


పార్లమెంట్ సాక్షిగా తెలుగు వారి కల సాకారం: మంత్రి ఆనం

Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 245, పేజీలు : 08, వెల రూ. 4 రూ/ శుక్రవారం 03- 04 - 2026

## నింగిలోకి దూసుకెళ్లిన నాసా 'ఆర్టెమిస్-II' రాకెట్..




- అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది.
- దాదాపు 50 ఏళ్ల తర్వాత తిరిగి చంద్రుడిపైకి మానవుడిని పంపే లక్ష్యంతో చేపట్టిన 'ఆర్టెమిస్-II' మిషన్ విజయవంతంగా ప్రారంభమైంది.

అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది. దాదాపు 50 ఏళ్ల తర్వాత తిరిగి చంద్రుడిపైకి మానవుడిని పంపే లక్ష్యంతో చేపట్టిన

## శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుంది: ఇరాన్



- వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో బదులిచ్చింది.
- శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ ఖతమ్ అల్ అన్బియా ప్రకటించింది.

వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో బదులిచ్చింది. శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం మిగతా 2లో

## అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు



- అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు. శాసన ప్రక్రియను పాటించలేదు.
- ప్రస్తుత రూపంలోని అమరావతి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు.
- మండలిలో చర్చించకుండా తీర్మానం చేశారు.

న్యూఢిల్లీ: అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు. శాసన ప్రక్రియను పాటించలేదు. ప్రస్తుత రూపంలోని అమరావతి బిల్లును మిగతా 2లో

అమరావతి బిల్లుకు రాజ్యసభ ఆమోదం..

## ఇది చారిత్రాత్మక దినం

ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తయింది

మద్దతిచ్చిన వారందరికీ కృతజ్ఞతలు'

"గత ఐదేళ్లు రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేశారు.

'ఏకైక రాజధాని నా రాజధాని అమరావతి'

ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్

- ★ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.
- ★ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని ఇరిగేషన్ శాఖ తక్కువ సమయంలో పూర్తి చేసిందని ప్రశంసించారు.
- ★ఇందుకు ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు ఆయన అభినందనలు తెలిపారు.
- ★దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.
- ★గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించామని పేర్కొన్నారు.
- ★డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతమవుతాయని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని ఇరిగేషన్ శాఖ తక్కువ సమయంలో మిగతా 2లో

482 మంది వైద్యులకు

## నియామక ఉత్తర్వుల జారీ

ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్-డీహెచ్) ద్వారా శాశ్వత ప్రాతిపదికన (రెగ్యులర్ )482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
ఉత్తర్వులు పొందిన వారు 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని పేర్కొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిలో కలిపి 636 పోస్టుల భర్తీకి కిందటేడాది నోటిఫికేషన్ (13/2025) జారీచేయగా సుమారు 5వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్-డీహెచ్) ద్వారా శాశ్వత ప్రాతిపదికన (రెగ్యులర్ )482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మిగతా 2లో

## 2014 నుంచి వాళ్లంతా మార్పును చూశారు



- నిర్భయంగా ఓటేయండి.. టీఎంసీని బంగాళాఖాతంలో కలపండి
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు.
- పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు.

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర మంత్రి మిగతా 2లో

కరుణామయుడైన ఏసు ప్రభువు

## జీవితమే త్యాగానికి చిహ్నం.

గుడ్ ఫ్రైడే సందర్భంగా వైఎస్ జగన్ సందేశం

- వైఎస్ జగన్‌ని ఆశీర్వదించిన క్రైస్తవ మత పెద్దలు
- వైఎస్ జగన్ ఎదుట కన్నీరు పెట్టుకున్న వృద్ధ మహిళా రైతు
- వైఎస్ జగన్‌ను కలిసిన ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు
- గుడ్ ఫ్రైడే సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశం ఇచ్చారు.



గుడ్ ఫ్రైడే సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశం ఇచ్చారు. "మానవాళి కోసం జీసస్ మహాత్యాగం చేశారు. కరుణామయుడైన మిగతా 2లో

రాజధాని రైతులు, మహిళల

## త్యాగాలు వృథా కాలేదు

ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పార్లమెంట్లో అమరావతి బిల్లు పాస్ కావడంపై హర్షం
- కేంద్రానికి, ప్రధాని మోడీకి, ఎంపీలకు మంత్రి సవిత ధన్యవాదాలు
- రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వృథా కాలేదు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పరుగులు



పార్లమెంట్ లో అమరావతి బిల్లు పాస్ కావడంతో, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చుకోదగిన రాజధాని నిర్మాణం కాబోతోందని, మిగతా 2లో

## ఈ సమయంలో ఎంపీగా ఉండడం సంతోషంగా ఉంది



- రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.
- పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.
- ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో

గ్రహణం వీడింది..

## విజయం జరుపుకుందాం

ఇంటింటా దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకుందాం

ప్రధాని మోడీతో మంత్రి నారా లోకేశ్ భేటీ..

'అమరావతి బిల్లు' ఆమోదంపై కృతజ్ఞతలు

- అమరావతి (మంగళగిరి) శాలువాతో ప్రధాని మోదీకి సత్కారం
- మన రాజధాని సంస్కృతిని, హస్తకళను దేశ రాజధాని సాక్షిగా గౌరవించారు!
- ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదముద్రపడింది.
- ఉభయసభల్లోనూ చర్చించిన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి చట్టబద్ధత పొందింది.
- ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.
- కేంద్రప్రభుత్వానికి, ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన ఘటనలపైనా ఆయన స్పందించారు.
- అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని, ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని చెప్పారు.
- గురువారం సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించాలని, ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని పిలుపునిచ్చారు.

ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదముద్ర పడింది. ఉభయసభల్లోనూ చర్చించిన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి చట్టబద్ధత పొందింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వానికి, ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన ఘటనలపైనా మిగతా 2లో



## అసిస్టెంట్ కమిషనర్ గోపాల్‌రావు ఇల్లు కూల్చేస్తా




- 'కేసీఆర్ కాళ్లు పట్టుకునైనా సరే.. నీ ఇంటి సంగతి చూస్తా'
- బందరు లో పని చేస్తున్న మున్సిపల్ అధికారులకు మాజీ మంత్రి పేర్ని నాని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.
- తాము అధికారం వచ్చిన వెంటనే తామేంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు.

బందరు లో పని చేస్తున్న మున్సిపల్ అధికారులకు మాజీ మంత్రి పేర్ని నాని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## నింగిలోకి దూసుకెళ్లిన నాసా 'ఆర్టెమిస్-II' రాకెట్..

'ఆర్టెమిస్-II' మిషన్ విజయవంతంగా ప్రారంభమైంది.ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి 322 అడుగుల భారీ నాసా రాకెట్ నలుగురు వ్యోమగాములతో నింగిలోకి దూసుకెళ్లింది. అయితే, అందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ మిషన్‌లో భాగంగా మొత్తం నలుగురు వ్యోమగాములు చంద్రుడి దిశగా ప్రయాణిస్తున్నారు. వారిలో చంద్రుడి వైపు వెళ్తున్న మొదటి మహిళగా క్రిస్టినా కోచ్ రికార్డు సృష్టించారు. విక్టర్ గ్లోవర్, వీరితో పాటు కమాండర్ రీడ్ వైజ్‌మాన్, కెనడాకు చెందిన జెరెమీ హాన్సెన్ ఈ బృందంలో ఉన్నారు.

మిషన్ ప్రధాన లక్ష్యం ఇదే..

ఈ మిషన్ సుమారు 10 రోజుల పాటు కొనసాగుతుంది. వ్యోమగాములు చంద్రుడి ఉపరితలంపై దిగరు కానీ, చంద్రుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి తిరిగి భూమికి చేరుకుంటారు. ఓరియన్ వ్యోమనౌకలోని లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ వ్యవస్థలను పరీక్షించడం ఈ ప్రయోగం ప్రధాన ఉద్దేశం. ఒకవేళ ఆర్టెమిస్-II విజయవంతం అయితే, తర్వాత దశలో ఆర్టెమిస్-III ద్వారా 2028లో మానవులను నేరుగా చంద్రుడిపైకి దింపాలని నాసా ప్రణాళికలు రచిస్తోంది. 'మనం తిరిగి చంద్రుడిపైకి వెళ్తున్నాం.. ఈసారి అక్కడే నివసించేందుకు, కొత్త విషయాలను నేర్చుకునేందుకు వెళ్తున్నాం' అని నాసా అడ్మినిస్ట్రేటర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుంది: ఇరాన్

కొనసాగుతుందని ఇరాన్ మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ ఖతమ్ అల్ అన్బియా ప్రకటించింది.ఇరాన్‌ను అణిచివేసి.. రాతి యుగం నాటికి పంపుతానన్న ట్రంప్ వ్యాఖ్యలకు స్పందిస్తూ.. భారీ స్థాయిలో దాడులు చేస్తామని అమెరికా, ఇజ్రాయెల్‌లను ఇరాన్ హెచ్చరించినట్లు ఆ దేశ ప్రభుత్వ మీడియా ప్రెస్ టీవీ వెల్లడించింది.ఖాతం అల్-అన్బియా సెంట్రల్ హెడ్ క్వార్టర్స్ ప్రతినిధి విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలను దెబ్బతీశామన్న అమెరికా వాదనలను ఇరాన్ తోసిపుచ్చింది. ఇరాన్ సైనిక శక్తిపై అమెరికా వద్ద ఉన్న సమాచారం అసంపూర్ణంగా పేర్కొంది. టెహ్రాన్ క్షిపణి, డ్రోన్ దాడి సామర్థ్యాలను భారీగా తగ్గించామన్న ట్రంప్ వాదనలను కొట్టిపారేస్తూ.. ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యూహాత్మక సామర్థ్యాల గురించి వాషింగ్టన్‌కు ఏమీ తెలియదంటూ ఖాతమ్ అల్-అన్బియా ప్రతినిధి పేర్కొన్నారు."మా వ్యూహాత్మక క్షిపణి ఉత్పత్తి కేంద్రాలు, సుదూర శ్రేణి దాడి డ్రోన్లు, ఆధునిక వాయు రక్షణ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ పరికరాలను నాశనం చేశామని అనుకోవద్దు. అటువంటి అంచనాలు మీరు చిక్కుకున్న ఊబిని మరింత లోతుగా చేస్తాయి. మీరు దెబ్బతీశామని భావిస్తున్న ప్రాంతాలు చాలా స్వల్పమైనవి. మా వ్యూహాత్మక సైనిక ఉత్పత్తి మీకు తెలియని.. మీరు చేరుకోలేని రహస్య ప్రాంతాల్లో జరుగుతోంది" అని ఇరాన్ పేర్కొంది. అమెరికా దురాక్రమణకు దిగిందని ఆరోపిస్తూ.. ప్రతీకార చర్యలు కొనసాగుతాయి. ఈ యుద్ధం అమెరికా లొంగిపోయే వరకు ఆగిపోదు.. భవిష్యత్తులో మరిన్ని వినాశకరమైన దాడులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలంటూ తమ్ అల్-అన్బియా ప్రతినిధి హెచ్చరించారు.

## అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు

వ్యతిరేకిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం రాజ్యసభలో అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు.మండలిలో చర్చించకుండా తీర్మానం చేశారు. రాజధాని నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని.. కేంద్ర ప్రభుత్వమే అఫిడవిట్ దాఖలు చేసింది.ఇప్పుడెలా రాజధానిపై బిల్లును ప్రవేశపెట్టారు. రైతుల నుంచి 50వేల ఎకరాలు తీసుకున్నారు. ఇప్పటివరకు శాశ్వత నిర్మాణాలు జరగలేదు. ఒక్కో ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చు అవుతుందని చెప్తున్నారు. రూ.2లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు?. ఇప్పటికే వడ్డీలకు రూ.20వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి. అమరావతి కోసం ఎనిమిదేళ్లలో రూ.7వేల కోట్లు ఖర్చు చేశారు. రెండేళ్లలోనే రూ.3.40లక్షల కోట్లు అప్పు చేశారు.అమరావతి వరదలతో మునిగిపోతుందని ఆధారాలు ఉన్నాయి. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసమే మేం మూడు రాజధానులు చెప్పాం. అమరావతిని శాసన రాజధానిగా పెట్టాం. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా కర్నూల్‌ను జ్యుడీషియల్ క్యాపిటల్‌గా పెట్టాం. అమరావతిలో ప్రతి చదరపు అడుగుకు.. రూ.12వేలకు పైగా ఖర్చుపెడుతున్నారు. అమరావతి పేరుతో.. కుంభకోణాలు చేస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. అనంతరం రాజ్యసభ నుంచి వైఎస్సార్‌సీపీ నేతలు వాకౌట్ చేశారు.

## 2014 నుంచి వాళ్లంతా మార్పును చూశారు

అమిత్ షా విమర్శలు గుప్పించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. "టీఎంసీని బంగాళాఖాతంలోకి విసిరేయండి. పశ్చిమ బెంగాల్ ప్రజలు భయపడకుండా ఓటు వేసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)ను గద్దె దించండి. ఈసారి ఎవరూ భయపడకూడదు. బెంగాల్ ఓటర్లను ఎవరూ అడ్డుకోలేరు. భవానీపురంలో సువేందు అధికారికి మద్దతు ఇవ్వండి. రాష్ట్రంలో మార్పు తీసుకురావాలి. అధికార టీఎంసీ పార్టీపై అవినీతి ఆరోపణల మచ్చ ఉంది. పశ్చిమ బెంగాల్‌లో మార్పు వస్తుంది. కానీ భవానీపూర్‌లో మార్పు కావాలా.. లేదా? మా అభ్యర్థి సువేందు అధికారికి మీ ఓట్లు వేయాలని కోరడానికి ఇక్కడికి వచ్చాను. 2014 నుంచి మోదీ జీపై నమ్మకం ఉంచిన వారు మార్పు చూశారు. గతంలో మమత ఒక ఎన్నికలో ఓడిపోయారు, ఈ సారి బెంగాల్ అంతటా ఓడిపోతారు. ఎక్కడ చూసినా ఈ ప్రభుత్వం మారాలనే స్వరం వినిపిస్తోంది. మమతకు బైబై చెప్పండి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారం చేయడానికి 15 రోజులు రాష్ట్రంలో ఉంటాను" అని చెప్పారు.

## ఈ సమయంలో ఎంపీగా ఉండడం సంతోషంగా ఉంది

రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.గురువారం అమరావతిలో ఎంపీ కేశినేని చిన్న విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి బిల్లు పార్లమెంటులో ఆమోదానికి వచ్చే సమయంలో ఆ ప్రాంతంలోని విజయవాడ ఎంపీగా తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నేత, మంత్రి నారా లోకేశ్‌కు కేశినేని చిన్ని ధన్యవాదాలు తెలిపారు.

## అసిస్టెంట్ కమిషనర్ గోపాల్‌రావు ఇల్లు కూల్చేస్తా

తాము అధికారం వచ్చిన వెంటనే తామేంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. బందరులో అనుమతి లేని నిర్మాణాలను కూల్చివేయడంపై పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్, పోలీసు అధికారులపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ఎక్కడ ఉన్నా బందరు తీసుకొచ్చి తామేంటో చూపిస్తామన్నారు. ఇప్పుడు మంత్రి కొల్లు రవీంద్రకు తొత్తులుగా పని చేసిన ప్రతి ఒక్కరినీ వదలిపెట్టేది లేదన్నారు. ఇదే పోలీసులను పెట్టి తమ ఇళ్లను కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. కుమ్మర్లు, తూర్పుకాపుల ఇళ్లను కూల్చివేసిన బాధ ఏంటో చూపిస్తామన్నారు. జేసీబీలు, గుణపాలు దిగితే ఎలాగుంటుందో ఇదే మున్సిపల్ కమిషనర్ బాపిరాజు చౌదరికి తెలిసేలా చేస్తానన్నారు. బందరు వదిలి వెళ్లిపోయినా అసిస్టెంట్ కమిషనర్ గోపాల్ రావు ఇంటి సంగతి చూస్తానని ఇచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర చెప్పినట్లు ఆడుతున్న మున్సిపల్ కమిషనర్ బాపిరాజు చౌదరిని కూడా వదిలిపెట్టమని పేర్ని నాని వార్నింగ్ ఇచ్చారు. ఏసీపీ ఇంటికి ప్లాన్ లేదని, పీపీవో, పీపీఎస్ ఇళ్లను కూడా కూల్చేస్తామని హెచ్చరించారు.మచిలీపట్నంలో ఆరో వార్డులో అక్రమంగా కూల్చేసిన ఇంటిని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించారు. మంత్రి కొల్లు రవీంద్ర, పోలీసులు, అధికారుల తీరుపై పేర్ని నాని మండిపడ్డారు. మంత్రి కొల్లు రవీంద్రకు పేర్నినాని మాస్ వార్నింగ్ ఇచ్చారు. పేదల గుండెల్లో ప్రొక్లెయిన్లు దించి వారికి నొప్పి కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు."మూడేళ్లు ఆగు కొల్లు రవీంద్ర. పేదల గుండెల్లో నువ్వు దింపిన గునపాల నొప్పి నీకు కూడా చూపిస్తా. 2029లో వైఎస్ జగన్ ప్రభుత్వం రాగానే ఇదే బాపిరాజును బందరు తీసుకొస్తా. ఇదే బాపిరాజు చౌదరిని మళ్లీ బందరు మున్సిపల్ కమిషనర్‌గా తీసుకొస్తా. పేదల గుండెల్లో నొప్పి ఎలా ఉంటుందో నీకు కూడా రుచి చూపిస్తా. నీకు, నీ పెన్ డ్రైవ్‌లు దాచి నిన్ను అడిస్తున్నవాడికి చెబుతున్నా. జేసీబీ బక్కెట్లు దిగితే నొప్పి ఎలా ఉంటుందో చూపిస్తా. ఇదే బాపిరాజు.. ఇదే పోలీసులను బందరు తీసుకొస్తా.అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు.. నువ్వు ఎక్కడికి పారిపోయినా వదలను. బందరు కాదు.. ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ ఉన్నాసరే.. నువ్వు తెలంగాణ వెళ్తే.. అవసరమైతే కేసీఆర్ కాళ్లు పట్టుకునైనా సరే.. నీ ఇంటి సంగతి చూస్తా. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆలోచన చేయాలి. మున్సిపల్ కమిషనర్ మిమ్మల్ని రాతపూర్వకంగా బందోబస్తు ఇవ్వాలని అడిగారా?. కొల్లు రవీంద్ర తానా అంటే మీరు తందానా అనడం భావ్యమేనా?. మున్సిపల్ కమిషనర్ మిమ్మల్ని బందోబస్తు అడిగితే ఆ లెటర్‌ను మీడియాకు విడుదల చేయండి.

## పార్లమెంట్ సాక్షిగా

## తెలుగు వారి కల సాకారం: మంత్రి ఆనం

నెల్లూరు జిల్లా ఆత్మకూరులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడబోతోందని, తెలుగు ప్రజల ఏళ్ల నాటి కల, ఆశయం నెరవేరబోతున్నాయని మంత్రి ఆనం పేర్కొన్నారు. అంతేకాదు, ఐదేళ్ల పాలనపై విమర్శలు చేస్తూనే, రాష్ట్ర భవిష్యత్తుపై, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై కీలక వ్యాఖ్యలు చేశారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. 'తెలుగు ప్రజల దశాబ్దాల ఆశ, ఆకాంక్షలు నెరవేరే చరిత్రాత్మక రోజు ఇది. భారత పార్లమెంట్ వేదికగా, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అధికారికంగా ఆమోదం పొందనుంది. గత ఐదేళ్ల కాలంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర రాజధాని విషయంలో 'మూడు ముక్కలాట' ఆడి ప్రజలను వంచించారు. జగన్ హయాంలో జరిగిన దుర్మార్గాల నుంచి, అస్తవ్యస్తమైన ఆర్థిక పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని బలి కాకుండా కూటమి ప్రభుత్వం రక్షించింది' అని అన్నారు.

# అమరావతి బిల్లుకు రాజ్యసభ ఆమోదం.. ఇది చారిత్రాత్మక దినం

పూర్తి చేసిందని ప్రశంసించారు. ఇందుకు ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు ఆయన అభినందనలు తెలిపారు.దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించామని పేర్కొన్నారు.డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతమవుతాయని అన్నారు. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తిచేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితమిస్తామని పునరుద్ఘాటించారు.ఏపీ రాజధాని అమరావతి విషయంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, మన రాష్ట్రానికి సంబంధించి ఈ రోజు ఒక చారిత్రాత్మక దినంగా నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమరావతి బిల్లు నేడు రాజ్యసభలో ఆమోదం పొందబోతోందని, దీంతో పార్లమెంట్‌లో ఆమోద ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "గత ఐదేళ్లు రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేశారు. అమరావతి అంటే సెంటిమెంట్. కానీ ఆ పేరు వింటేనే జగన్‌కు కంపరంగా ఉంటుంది. అందుకే నిత్యం విషం కక్కుతున్నారు. అమరావతి అని పలకడానికి కూడా ఇష్టపడక 'మావిగన్' అని వింత పేరుతో పిలుస్తున్నారు. గతంలో 'ఎస్ఆర్ఎం అమరావతి' అని ఉంటే దాన్ని ఎస్ఆర్ఎంగా మార్చించారు. అమరావతి పట్ల ఆయనకున్న ద్వేషం భవిష్యత్తులోనూ మారదని నిన్నటితో మరోసారి స్పష్టమైంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.బిల్లు ఆమోదం పొందినందుకు ఈ రోజు సాయంత్రం రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో సంబరాలు జరపాలని కూటమి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తాను మధ్యాహ్నం రాజధాని శంకుస్థాపన జరిగిన ఉద్దండరాయునిపాలెం వెళ్లి వేడుకల్లో పాల్గొంటానని తెలిపారు. దేశంలోని పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన నీరు, మట్టి ఉన్న పవిత్ర ప్రాంతంలో సంకల్పం తీసుకుంటానని చెప్పారు."గతంలో 'మీకు 3 రాజధానులా' అని ఎగతాళి చేశారు. ఇప్పుడు 'ఏకైక రాజధాని నా రాజధాని అమరావతి' అని ప్రతి ఒక్కరూ గౌరవంగా చెప్పుకునే రోజు వచ్చింది. రాజధానికి స్థిరత్వం కల్పించిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాకు, మద్దతిచ్చిన వారందరికీ కృతజ్ఞతలు" అని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను కూడా సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సాధించిన విజయమని మనోహర్ అభివర్ణించారు. సాయంత్రం జరిగే సంబరాల్లో జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొంటాయని వారు స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అడిగారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు.ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు.వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది.ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటీరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటీరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ, సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మేం పాలకులం కాదు. సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయన్నారు. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు. ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం అని చెప్పారు. ఆ ఉద్దేశంతోనే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతోందన్నారు.

# గ్రహణం వీడింది.. విజయం జరుపుకుందాం

ఆయన స్పందించారు. అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని, ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని చెప్పారు. గురువారం సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించాలని, ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని పిలుపునిచ్చారు. మన రాజధాని మన గౌరవం అని, దీపాలతో సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయాలని **#APThanksIndia** హ్యాష్‌ట్యాగ్‌తో అందరూ షేర్ చేయాలని మంత్రి లోకేశ్ సూచించారు.ఆంధ్రప్రదేశ్, మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈరోజు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. పార్లమెంట్‌లో 'అమరావతి పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026' విజయవంతంగా ఆమోదం పొందిన నేపథ్యంలో, కోట్లాది మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ఆయన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ చారిత్రాత్మక బిల్లు ద్వారా అమరావతిని రాష్ట్ర ఏకైక, శాశ్వత రాజధానిగా చట్టబద్ధం చేసినందుకు ప్రధానిని శాలువాతో సత్కరించారు. ఈ భేటీలో లోకేశ్‌తో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్డీఏ కూటమి ఎంపీలు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరావతి రైతుల అసాధారణ పోరాటాన్ని లోకేశ్ ప్రధానికి వివరించారు. తమ భూములను స్వచ్ఛందంగా పూలింగ్‌కు ఇచ్చి, ఐదేళ్ల పాటు అనిశ్చితిలోనూ పట్టువదలకుండా పోరాడిన వేలాది మంది రైతుల త్యాగాలు వెలకట్టలేనివని ఆయన పేర్కొన్నారు. ఆ రైతుల ఆశయాలకు అనుగుణంగా అమరావతిని ఒక అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం మద్దతునివ్వాలని కోరారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కూడా కలిసి బిల్లు ఆమోద ప్రక్రియలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా లభించడంతో ఏపీ అభివృద్ధి ఇక అప్రతిహతంగా సాగుతుందని లోకేశ్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఐదు కోట్ల ఆంధ్రుల దశాబ్దాల నిరీక్షణకు, వేలాది మంది రైతుల త్యాగానికి ఎట్టకేలకు ఒక చట్టబద్ధమైన విజయం లభించింది. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు లోక్‌సభలో భారీ మెజారిటీతో ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన తరుణంలో, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ భేటీలో ఒక ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. తనను గెలిపించిన రాజధాని ప్రాంతంలోని మంగళగిరి నియోజకవర్గ నేతన్నల నైపుణ్యానికి ప్రతీకగా, అత్యంత నైపుణ్యంతో నేసిన మంగళగిరి చేనేత శాలువాతో ప్రధాని మోదీని లోకేష్ ఘనంగా సత్కరించారు. మన సంస్కృతిని, హస్తకళను దేశ రాజధాని నడిబొడ్డున గౌరవించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.ఏపీ అసెంబ్లీ పంపిన తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరిగింది. దేశంలోని అన్ని పార్టీలను అమరావతి వైపు నిలిపి, బిల్లుకు చట్టబద్ధత వచ్చేలా చేసిన ప్రధాని వ్యూహాన్ని లోకేష్ కొనియాడారు. బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి లోకేష్ హుటాహుటిన ఢిల్లీకి చేరుకుని, కూటమి పార్టీల ఎంపీలను అభినందించారు."ఇచ్చిన మాటకు కట్టుబడి, కేంద్ర ప్రభుత్వం అమరావతికి అండగా నిలిచింది" అని లోకేష్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గతంలో అమరావతి విషయంలో ఏర్పడిన అనిశ్చితికి ఈ బిల్లుతో తెరపడింది. పార్లమెంటు సాక్షిగా జరిగిన ఈ ఆమోదం, అమరావతి నిర్మాణానికి అడ్డంకులు తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును ఎవరూ అడ్డుకోలేని విధంగా బలమైన పునాది వేసింది."ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరింది. అమరావతి అంటే కేవలం ఒక నగరం కాదు, అది ఆంధ్రుల ఆత్మగౌరవం. ఆ ఆత్మగౌరవానికి పట్టాభిషేకం చేసిన ప్రధానికి ధన్యవాదాలు." --- నారా లోకేష్ఈ విజయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది!ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన హామీ లభించింది. ఈ మేరకు ప్రవేశపెట్టిన ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదముద్ర వేశాయి. ఈ చారిత్రాత్మక పరిణామం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ (ఆ) వేదికగా స్పందిస్తూ... "రాజధానికి పట్టిన గ్రహణం వీడి, ప్రజారాజధానికి చట్టబద్ధత లభించింది" అని హర్షం వ్యక్తం చేశారు.

# కరుణామయుడైన ఏసు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నం.

ఏసు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నం. ఆ ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు.. ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన ఘట్టాలు..మనుషులపై ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, నిస్వార్థ జీవనం.. ఇవన్నీ తన జీవితం, బోధనల ద్వారా ఈ లోకానికి జీసస్ ఇచ్చిన సందేశాలు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.వైఎస్ జగన్‌ను క్రైస్తవ మత పెద్దలు కలిశారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా జగన్‌కు ఆశీర్వాదాలు ఇచ్చారు. మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవుని ఆశీస్సులు ఉండాలంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, బొల్లవరపు జాన్ వెస్లీ, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్, ఆర్చ్ బిషప్ ఎన్‌జెఎస్‌డి రాజు - ఇండియన్ క్రిస్టియన్ మిషన్, బిషప్ సంజీవరావు - బైబిల్ మిషన్, బిషప్ సైమన్ సీజర్ - మెట్రోపాలిటన్ చర్చెస్, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.రాజధాని కోసం రాయపూడిలో తన భూమిని అక్రమంగా లాక్కున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఎదుట అమరావతి వృద్ధ మహిళా రైతు శేషగిరమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ శేషగిరమ్మ గురువారం వైఎస్ జగన్‌ను కలిశారు.రాజధాని కోసం రాయపూడిలో తన భూమిని అక్రమంగా లాక్కున్నారని, నష్టపరిహారం ఇవ్వకుండా తనను మోసం చేశారని వాపోయారు. తనకు న్యాయం చేయాలని రెవెన్యూ, సీఆర్డీఏ అధికారుల చుట్టూ తిరిగినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. ఈ సందర్భంగా శేషగిరమ్మకు వైఎస్ జగన్ ధైర్యం చెప్పారు. ఆమెకు న్యాయం జరిగే వరకూ వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో శేషగిరమ్మ కుటుంబ సభ్యులు బ్రహ్మేంద్ర కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ఎన్నికపై వైఎస్ జగన్ నాయకత్వం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.వైఎస్ జగన్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని, న్యాయ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో బార్ కౌన్సిల్ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.

# రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వృథా కాలేదు

స్వర్ణాంధ్రప్రదేశ్ కు బలమైన పునాదులు పడుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వెలిబుచ్చారు. అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడికి, కేంద్రమంత్రులు అమిత్ షాకు, నిర్మలా సీతారామన్ కు, పార్లమెంట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, జగన్ మైండ్ పని చేయడం లేదన్నారు. నిన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్ ... నేడు మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపన చేస్తున్నాడని మండిపడ్డారు. పిచ్చోడి చేతికి అధికారం ఇచ్చి ఏం జరిగిందో ప్రజలందరూ గమనించారని, భవిష్యత్తులో జగన్ కు ప్రజలు అధికారం ఇవ్వడం కల్లని అని అన్నారు. రాజ్యసభలో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడంతో, మంత్రి సవిత నేతృత్వంలో గురువారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పట్టణ ప్రజలను, కూటమి నాయకులను, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. నేడు నవ్యాంధ్రప్రదేశ్ కు శుభ దినమన్నారు. బుధవారం లోక్ సభలో, నేడు రాజ్యసభలో అమరావతికి బిల్లుకు వైసీపీ మినహా అన్ని పార్టీల ఎంపీలూ ఆమోదం తెలపడం ఆనందకరమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చదగిన రాజధానిగా అమరావతి ఆవిర్భవించనుందన్నారు. ఇప్పటికే సైబారాబాద్ ను నిర్మించి హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కూర్చోడానికి సీటు కూడా లేదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, సీమాంధ్రుల కలలు నెరవేర్చడానికి సీఎం చంద్రబాబునాయుడు అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి నడుం బిగించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా, తమ రాష్ట్రానికి రాజధాని ఉండాలన్న తపనతో, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో అమరావతి ప్రాంత రైతులు ఉచితంగా 33 వేల ఎకరాలు ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో రూపాయి కూడా ఖర్చు చేయకుండా వేల ఎకరాలు సేకరించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. పిచ్చోడి చేతికి రాయి దొరికినట్లు...అందివచ్చిన అధికారంతో జగన్ అమరావతిని, రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారన్నారు. ఆయన అసమర్థ పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. అమరావతి ప్రాంత రైతుల త్యాగం వృథా కాలేదని, పార్లమెంట్ సాక్షిగా అయిదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధానికి చట్టబద్ధత లభించిందన్నారు. అమరావతిపై జగన్ కుట్ర పన్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

# 482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వుల జారీ

శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఉత్తర్వులు పొందిన వారు 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిలో కలిపి 636 పోస్టుల భర్తీకి కిందటేడాది నోటిఫికేషన్ (13/2025) జారీచేయగా సుమారు 5వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎంబీబీఎస్ అర్హతతో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనల ప్రకారం ఎంపిక చేసిన జాబితాను మార్చి 11న నియామక బోర్డు ప్రకటించింది. దీనికి అనుగుణంగా స్పోర్ట్స్ కేటగిరి మినహాయించి 611 పోస్టుల భర్తీ చర్యల్లో భాగంగా ఎంపికైన వారి నుంచి సోమవారం ఉదయం 11 నుంచి మంగళవారం రాత్రి 9 గంటల వరకు ఆప్షన్లు (ఐచ్ఛికాలు) స్వీకరించారు. తొలుత ప్రకటించిన సమయం కంటే అభ్యర్థుల విజ్ఞప్తిమేరకు ఆప్షన్ల నమోదు సమయాన్ని అదనంగా పెంచారు. నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ, పోస్టింగ్ ఉత్తర్వులు జారీ పూర్తిగా పారదర్శకంగా ఆన్లైన్ లో జరిగింది.611 పోస్టులకుగాను 482 మంది అభ్యర్థులు స్పందించారు. నియమ నిబంధనలు అనుసరించి, వీరందరికీ ఆన్లైన్ ద్వారానే బుధవారం పోస్టింగు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగిత రహితంగానే ఈ ప్రక్రియ మొత్తం జరిగింది. ఇంతకుముందు వరకు జూమ్ కాన్ఫరెన్స్ విధానంలో డిస్ప్లే చేసిన ఖాళీలకు అనుగుణంగా అభ్యర్థులు స్థానాలు ఎంపికచేసుకుని పోస్టింగులు పొందారు. ఈ సారి నియామకాల్లో మరింత పారదర్శకత పెరిగేలా ఆన్లైన్ కౌన్సెలింగ్ను నిర్వహించారు. ఆసుపత్రుల వారీగా ప్రకటించిన పోస్టులన్నింటికీ ప్రాధాన్య క్రమంలో అభ్యర్థులు ఆప్షన్లు ఇచ్చుకున్నారు. దీని ప్రకారం ఆన్లైన్ ద్వారానే అభ్యర్థులకు పోస్టింగులు ఉత్తర్వులు జారీచేసినట్లు ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి వెల్లడించారు పోస్టింగులు ఇచ్చిన 482లో కొన్ని ట్యూటర్ల పోస్టులు ( బోధన ఆస్పత్రులు) ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలోనే అత్యధికంగా కడప జిల్లాలో 52 మందికి పోస్టింగులు ఉత్తర్వులు ఇచ్చారు తరువాత అనంతపురం-34, శ్రీకాకుళం-31, కాకినాడ-29, కర్నూలు-27, పల్నాడు-26, ఎన్టీఆర్-23, నంద్యాల-19, కృష్ణా-19, ప్రకాశం-17, ఏలూరు-17, విజయనగరం- 16, పశ్చిమగోదావరి-15, గుంటూరు-14, పార్వతీపురం మన్యం-14, అంబేద్కర్ కోనసీమ-13, అల్లూరి సీతారామరాజు-13, ఈస్ట్ గోదావరి- 12, వైజాగ్-12, చిత్తూరు-12, మార్కాపురం-11, సత్యసాయి-11, అన్నమయ్య-10, నెల్లూరు జిల్లాలో పది చొప్పున పోస్టుల భర్తీ ఉత్తర్వులు ఇచ్చామని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మావతి చెప్పారు. మిగిలిన జిల్లాల్లో పది కంటే తక్కువగా పోస్టింగు ఉత్తర్వులు ఇచ్చినట్లు వెల్లడించారు. స్పోర్ట్స్, ఎక్స్ సర్వీస్మెన్ కేటగిరిలో ఉన్న 19 పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. 2024, డిసెంబరులో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ జారీచేసిన నోటిఫికేషన్ ద్వారా 392 మంది వైద్యాధికారులు పోస్టింగులు పొందారు కేంద్ర మంత్రి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు.కేంద్రం విడుదల చేసిన రూ.619.85 కోట్ల నిధుల్లో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ కింద ఉన్నాయన్నారు. టైడ్ గ్రాంట్ నిధులతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, వర్షపు నీరు సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు వంటి అనేక పనులు చేయవచ్చున్నారు..'15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన వెంటనే ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు 10 పని దినాలలోపు సంబంధిత గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే బదిలీ చేయాల్సి ఉంటుంది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు




అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్: అనకాపల్లి జిల్లా రావికమతం మండలంలో మర్రివలస టీఅర్జాపురం, మేడివాడ, రావికమతం,తట్టబంధ,పంచాయతీలలో ఇటీవల అభివృద్ధి కార్యక్రమాలలో సిమెంట్ రోడ్లు వాటర్ ట్యాంకులు మరియు ప్రాజెక్టు పనులుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు చేతుల మీదగా ప్రారంభమైనవి 304.11 లక్షల ఖర్చు తో అవుతుందని, 3 వాటర్ ట్యాంకులు 228.60 లక్షల ఖర్చుతో మొత్తం532.71 కోట్లతోఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు శంకరరావు, సర్పంచులు, పాత్రుడు, అర్జున పాల్గొన ,శివ, మోది నాయుడు,రమణ,ఎంపీటీసీసూర్యనారాయణ చోడవరం నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి గోవిందరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుట్టల చిన్న, కాలింగ తాతలు,చోడవరం మార్కెట్ వైస్ చైర్మన్ సాంబ, పి ఎ సి ఎస్ చైర్మన్ నాగేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దూలాపురం లో గ్రామసభ




ములుగు ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్:ప్రజపాలన ప్రగతి ప్రణాలిక లొబాగంగా దూలాపురం గ్రామంలో సర్పచు విజయలక్ష్మి, అధ్యక్షులు గ్రామసభ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉప సర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రంజిత్ కుమార్, పాయపట్ల, సతీష్, ఉపాధ్యాయ రమేష్, ఏఎన్ఎం లలిత,ఆశ వర్కర్ జ్యోతి, పాల్గొన్నారు,ఈ గ్రామసభలొ వివిధసమస్యలపై అదీ కారులకు వినతిపత్రం అందించారు,ప్రభుత్వం అమలు సేస్తున్న పద కాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి మహిళలకు ఉచితబస్సు సన్నవడ్లకు 500లా బోనస్ చేయూత పెన్షన్లు గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్యానలక్ష్మి సాదిముబారక్ వంటిపద కాలు అమలుపూర్తి కాకపొవడంపై ప్రజలు పెదవి విరుపులూ సరేసరి,పంచాయితీలో సమస్యలపై గ్రామ అభివృధి పై ప్రజలనుండి సలహాలు సూచనలు స్వీకరించారు, గ్రామ అభివృద్ధిపై సర్పంచ్ విజయలక్ష్మిమాట్లాడుతూ,, సమస్యలను దృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో చర్చించి వెంటనే అమలయ్యేలా చేస్తానని చెప్పారు.

## ప్రజా పాలనలో భాగంగా అయ్యవారిపేటలొ గ్రామసభ




ములుగు ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : ప్రజపాలన ప్రగతి ప్రణాలిక లొబాగంగా అయ్యవారిపెట గ్రామంలో సర్పచు మడకం బెనిని అధ్యక్షత నా గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పి జీవనజ్యోతి పాల్గొన్నారు.ఈ గ్రామసభలొ వివిధసమస్యలపై గ్రామసభలొ అదీ కారులకు వినతిపత్రం అందించారు,ప్రభుత్వం అమలు సేస్తున్న పద కాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి మహిళలకు ఉచితబస్సు సన్నవడ్లకు 500లా బోనస్ చేయూత పెన్షన్లు గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్యానలక్ష్మి సాదిముబారక్ వంటిపద కాల అమలుపూర్తి కాకపొవడంపై ప్రజలు పెదవి విరుపులూ సరేసరి,పంచాయితీలో సమస్యలపై గ్రామ అభివృధి పై ప్రజలనుండి సలహాలు సూచనలు స్వీకరించారు,జీ పి ఒ రెవిన్యూ ఎ ఇ ఇరిగేషన్ టేకులపెట ప్రైమరీ పాటశాల ఉపాధ్యులు ఎ ఈ హౌజింగ్ సి డి పి ఒ ఎ ఇ అగ్రికల్చర్ లైను ఇన్సుపెక్టర్ వి వి ద శాఖల అది కారులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో గ్రామసభ





ములుగు ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : ప్రజపాలన ప్రగతి ప్రణాలిక లొబాగంగా జగన్నాధపురం గ్రామంలో సర్పచు అధ్యక్షత నా గ్రామసభ నిర్వహించారు, కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ ఆలం కల్యాణి,కార్యదర్శి సలీం పాషా, ఉపాధ్యాయుడు గంగాధర్, ఏఎన్ఎం ఛాయాదేవి, ఫీల్డ్ ఆఫీసర్ తాటి రవి, వివో ఏ ఆలం లలిత, మరియమ్మ, జిసిసి సేల్స్మెన్, విద్యుత్ శాఖ వంశీ పాల్గొన్నారు, గ్రామసభలొ వివిధసమస్యలపై గ్రామసభలొ అదీ కారులకు వినతిపత్రం అందించారు,ప్రభుత్వం అమలు సేస్తున్న పద కాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి మహిళలకు ఉచితబస్సు సన్నవడ్లకు 500లా బోనస్ చేయూత పెన్షన్లు గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్యానలక్ష్మి సాదిముబారక్ వంటిపద కాల అమలుపూర్తి కాకపొవడంపై ప్రజలు పెదవి విరుపులూ సరేసరి,పంచాయితీలో సమస్యలపై గ్రామ అభివృధి పై ప్రజలనుండి సలహాలు సూచనలు స్వీకరించారు, గ్రామంలోని మహిళా మణులు కోతుల బెడద ఎక్కువగా ఉన్నది కాబట్టి త్వరగా కోతుల తగ్గించాలని అలాగే గ్రామాలలో వీధిలైట్లు వెలగట్లేవని తెలిపారు, స్పందించిన సర్పంచ్ కళ్యాణి త్వరగానే ఆ సమస్యలన్నిటిని సేపిస్తామని తెలిపారు.

# ఎటునాగారం గ్రామసభలో ప్రజా సమస్యలపై వాడి వేడి చర్చ





### ఏటూరునాగారం గ్రామ సభలో అధికారులపై సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఆగ్రహం ప్రోటోకాల్ ఉల్లంఘనపై రెవెన్యూ శాఖకు హెచ్చరిక

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్: ఏటూరునాగారంమండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అధ్యక్షతన నేడు నిర్వహించిన గ్రామ సభలో ప్రజా సమస్యలపై వాడివేడి చర్చ జరిగింది,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైన ఈ సభలో, అధికారుల పనితీరు ప్రోటోకాల్ ఉల్లంఘనలపై సర్పంచ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు,గ్రామ సభలోని చర్చించిన కళ్యాణ లక్ష్మి - ప్రోటోకాల్ ఉల్లంఘన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసే క్రమంలో స్థానిక సర్పంచ్‌కు గానీ, గ్రామ పంచాయతీకి గానీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించడంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు,"మేము ఇక్కడ అందుబాటులో ఉన్నప్పటికీ, మాకు తెలియకుండా చెక్కులు ఎలా పంపిణీ చేస్తారు? స్థానిక సంస్థలను గౌరవించరా?" అని రెవెన్యూ అధికారులను నిలదీశారు,భవిష్యత్తులో ఇలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు,రైతు సమస్యలు - యాసంగి పంట నష్టపరిహారం,గత యాసంగి సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందకపోవడంపై సభలో నిరసన వ్యక్తమైంది,రైతులకు తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే వడ్ల బోనస్ సకాలంలో చెల్లించాలని వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు,విద్యాశాఖ - పాఠశాలల దుస్థితి ప్రభుత్వ పాఠశాలల్లో బాత్రూంల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంపై సర్పంచ్ విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు,విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని, వంటల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,మిషన్ భగీరథ విద్యుత్ తాగునీటి పైపులైన్ల లీకేజీలు, సరఫరాలో అంతరాయం విద్యుత్ లో-వోల్టేజీ సమస్యలపై సంబంధిత అధికారులను నిలదీశారు,గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు,అంగన్‌వాడీ ఆరోగ్య శాఖ అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును సమీక్షించారు,గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆరోగ్య శాఖను ఆదేశించారు,ఈ సందర్భంగా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మాట్లాడుతూ.,,"ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే క్రమంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకోవాలి,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ పాటించకపోవడం విచారకరం. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారుల తీరును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం, ఏటూరునాగారం అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలి" అని స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రస బసగా గ్రామసభ

### ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వలేదని అధికారులను నిలదీసిన వి ఆర్ కె పురం ప్రజలు




ములుగు ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్:వెంకటాపురం మండలం వి ఆర్ కెపురంగ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచ్ డి.రమ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా ఈ గ్రామ సభకి సంబంధిత అధికారులు హాజరై ప్రభుత్వ పథకాల గురించి వివరించగా హౌసింగ్ ఏఈ జాషువా ని వార్డ్ మెంబర్ బద్ది ప్రశాంత్ నిలదీశారు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని గ్రామపంచాయతీ పరిధిలో పూరి గుడిసెల్లో నివసిస్తున్నటువంటి లబ్ధిదారులకు ఇవ్వకుండా గతంలో ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్వల్లకాలిపోయినటువంటి వాళ్లకు ఇండ్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు,హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ,, త్వరలో రెండో దప ఇందిరమ్మ ఇళ్లు వస్తాయి ఈసారి గ్రామ సభ పెట్టి నిజమైన లబ్ధిదారులకు ఇల్లు వచ్చేటట్టు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు,తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ,,, తాహసిల్దార్ కి మనవి చేసుకునేది ఏమిటంటే సార్ పంట పొలాల్లోకి ఆరు కిలోమీటర్ల మేరకు ప్రధాన రహదారులకు రోడ్లు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని,ఆ యొక్క రోడ్డును పరిశీలించి ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్లోనైనా రోడ్లు నిర్మాణం చేపట్టి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలియజేశారు,తదుపరి గోదావరి వరదలకు ఈ పది సంవత్సరాల కాలంలో వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని రైతుల భూములు గోదావరి వరదలకు వందల ఎకరాల కొట్టుకుపోయి ఇసుక మ్యాటలు పంటసేలాల్లో పోస్తున్నాయని దీనివలన రైతులు నష్టపోతు వందలాది ఎకరాలు గోదావరి కాలగర్భంలో కలిసిపోతున్నాయి, కనుక ఈ విషయాన్ని పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా రైతుల కొరకు గోదావరి ఒడ్డు వెంబటి కరకట్ట నిర్మాణం చేపట్టే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వేణుగోపాల్ , ఎంపీడీవో జుమ్మిలాల్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్,, హౌసింగ్ ఏఈ జాషువా, ఎలక్ట్రికల్ ఏఈ హనుమాన్ దాస్, ఎమ్మార్ఐ మల్లయ్య,టెక్నికల్ అసిస్టెంట్ సాయి ,ఐకెపి డిపార్ట్మెంట్ నుండి శంకరమ్మ , స్కూల్ హెచ్ఎం , సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు,ఉప సర్పంచ్ పూనెం రాజేశ్వరి, వార్డ్ మెంబర్లు దర్ర రవి ,బోగట పవన్, దర్ర పార్వతి , మంగ వేణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పశువులకు 5 జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు కు చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ :కర్నూలు జిల్లాలో పొట్టేలు , మేకలు , గొర్రెలు యొక్క అధిక నివాస సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని ఐదు ప్రాంతాలలో వాటికి అవసరమైన జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి సంబంధిత కమిటీ సభ్యులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధ్యక్షతన జిల్లాలో పశుసంవర్ధక శాఖకు చెందిన షీప్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనరిక్ మందుల అవుట్లెట్ లను ఏర్పాటు చేయుటకై కమిటీ సమావేశాన్ని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో పొట్టేలు , మేకలు , గొర్రెలు అధిక సంఖ్య లో ఉన్న ఐదు ప్రాంతాలు కర్నూలు , ఆదోని , పత్తికొండ , కోడుమూరు , హోలగుంద లలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పశు వైద్యశాలలలోని ప్రభుత్వ భవనాలు లేదా ఆసుపత్రి ప్రభుత్వ స్థలాలలో జనరిక్ మందుల షాపులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ జెడి హేమంత్ కుమార్ ను ఆదేశించారు. ఈ మందుల దుకాణాలు ఏర్పాటు చేయడానికి కమిటీ సభ్యులు అన్ని విధాలుగా సహకరించాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ భవనాల కు సంబంధించిన రెంట్ ప్రపోజల్స్ మరియు రెవెన్యూ అధికారుల సహాయంతో వారు వాడుకునే స్థలాల లీజ్ ప్రపోజల్ , ఎస్టిమేషన్లు ఇవ్వవలసిందిగా , డ్రగ్ కంట్రోల్ అధికారి దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేయడం , జిల్లా సహకార శాఖ అధికారి షీప్ సొసైటీ సహకార సంఘాల ఆధ్వర్యంలో 4 దుకాణాలు మరియు స్వయం సహాయక బృందం తో ఒకటి ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొన వలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ జెడి మాట్లాడుతూ... షీట్ ఫెడరేషన్ ఒక దుకాణం యూనిట్ కాస్ట్ 3 లక్షలు 61 వేలుగా నిర్ణయించడం జరిగిందని , నాలుగు సంఘాలు ఇప్పటివరకు ముందుకు వచ్చాయని , హొళగుంద దుకాణానికి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అందుకుగాను వారికి 1లక్ష 50 వేల రూపాయల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద ఇస్తుందని మిగిలిన నాలుగు దుకాణాలకు ఆంధ్రప్రదేశ్ షీప్ ఫెడరేషన్ 1,50,000 సబ్సిడీ భరిస్తుందని కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జెడి పశుసంవర్ధక శాఖ హేమంత్ కుమార్ , ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి , ఏడి డ్రగ్స్ కంట్రోల్ హరి హర తేజ ,డిసిఓ శిరీష , ఏడి షీప్ డెవలప్మెంట్ రవిప్రకాష్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మాస్టర్స్ క్రీడల్లో రాణించిన కర్నూలు పోలీసు క్రీడాకారులు

### విజేతలైన పోలీసు క్రీడాకారులను అభినందించిన. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ :ఆంధ్రప్రదేశ్ శాప్ (ఎస్ఏపి) లీగ్ మాస్టర్స్ క్రీడలలో పాల్గొని బంగారు, వెండి, కాంస్యం పతకాలు సాధించిన ఆర్ ఎస్సై, కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు. గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో మార్చి 30, 31 తేదిలలో 35 నుండి 45 ఏళ్ళ వయస్సు విభాగంలో ఈ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటిలలో ఆర్ ఎస్సై పి.ఆర్ మహేశ్వరెడ్డి, కానిస్టేబుల్ శివకుమార్ లు పతకాలు సాధించారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో విజేతలైన పోలీసు క్రీడాకారులు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు ఎస్పీ మెడల్స్ మరియు శాలువతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసు విధులలో ఒత్తిడితో ఉంటూ క్రీడలలో కూడా రాణించడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆకాంక్షించారు. ఆర్ ఎస్సై పి.ఆర్ మహేశ్వర రెడ్డి. గుంటూరు ఆచార్య యూనివర్సిటిలో 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం సాధించారు. గత 5 సంవత్సరాలుగా మాస్టర్స్ అథ్లెటిక్స్ లలో పాల్గొంటూ , చెన్నై నేషనల్ మీట్ లలో కూడా ప్రతిభ చూపారు. కానిస్టేబుల్ శివకుమార్ (కర్నూలు ట్రాఫిక్ పియస్) గుంటూరు ఆచార్య యూనివర్సిటీలో లాంగ్ జంప్ లో క్యాంస పతకం సాధించారు. గతంలో సౌత్ జోన్ నేషనల్స్, కేరళ జూనియర్స్ నేషనల్ , రాష్ట్ర మరియు జిల్లా స్థాయి లాంగ్ జంప్ పోటీలలో కూడ ప్రతిభ చూపారు. వీరిద్దరూ జాతీయ స్థాయి క్రీడలలో కూడా పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆర్ ఐ జావేద్, మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, సెక్రటరీ రవికుమార్ ఉన్నారు.

## చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.




కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 02 యువతరం న్యూస్ :చేనేత సంక్షేమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ఉచిత విద్యుత్ పథకం"కు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారికంగా విడుదల చేశారు. 07 మంది ఉచిత విద్యుత్ పథకం లబ్దిదారులకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం "ఉచిత విద్యుత్ పథకం" ద్వారా చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని, ఈ పథకం ద్వారా ఒక్కొక్క చేనేత కుటుంబానికి నెలకు రూ. 720/- చొప్పున సంవత్సరానికి మొత్తం రూ.8640/- మరియు ఒక్కొక్క పవర్ లూం యూనిట్ నిర్వాహకులకు నెలకు రూ.1800/- చొప్పున సంవత్సరానికి మొత్తం రూ.21,600/- ఆర్థికంగా లబ్ది కలుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఈ పథకం ద్వారా 2457 చేనేత కుటుంబాలకు మరియు 01 మరమగ్గ కుటుంబానికి లబ్ది కలుగుతుందని తెలిపారు.ఈ పథకం ద్వారా చేనేత కార్మికులపై విద్యుత్ వ్యయం భారం తగ్గి, వారి జీవనోపాధి మెరుగుపడటంతో పాటు ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, గ్రామీణ ఉపాధికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అలాగే, చిన్న మరియు గృహాధారిత చేనేత కార్మికులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.నాగరాజా రావు, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి, కర్నూలు ఉ నంద్యాల, వి.నరసింహా రెడ్డి, అభివృద్ధి అధికారి(చే. జౌ) మరియు సహాయ అభివృద్ధి అధికారులు(చే.జౌ), చేనేత కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం పనులపై గవర్నర్ సమీక్ష.. వేగవంతానికి ఆదేశాలు






జీలుగుమిల్లి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు సోమవారం ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘన స్వాగతం పలికారు. ప్రాజెక్టు ప్రధాన గేటు వద్దకు విచ్చేసిన గవర్నర్‌కు సంప్రదాయ పద్ధతిలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఆత్మీయ ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌తో పాటు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టులోని స్పిల్‌వే, కాఫర్‌డ్యామ్, గేట్ల నిర్మాణం, కాల్వల పనులు తదితర కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుంటూ పనులు వేగవంతం చేయాలని గవర్నర్ సూచించారు. అలాగే నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ, ప్రాజెక్టు సమయానికి పూర్తి కావడం రాష్ట్రానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి నీటిని వినియోగించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు అనేక జిల్లాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తి, వరద నియంత్రణలో కూడా పోలవరం ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిర్వాసితుల పునరావాసం (R & R) పనులను కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, వారికి అన్ని విధాల న్యాయం జరుగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు ప్రాజెక్టు పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో పోలవరం ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, బీజేపీ నాయకులు కరిబెండి నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ పారెపల్లి రామారావు, అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడావుల పర్తి లో కొనసాగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమం...

రాధాస్వామి ఆశ్రమానికి 5వ తేదిన రాజ్యసభ మాజీ సభ్యులు తులసిరెడ్డి రాక....





బుక్కరాయసముద్రం ఏప్రిల్ 02 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలం ఎడావులపర్తి గ్రామంలో శ్రీ సద్గురు లక్ష్మణ స్వామి ఆశీర్వాదంతో శ్రీ సద్గురు రాధాస్వామి ఆశ్రమంలో శ్రీ భాగవత సప్తాహ కార్యక్రమానికి భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. నార్పల తిక్కయ్య స్వామి భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ సద్గురు రాధాస్వామి ఆశ్రమం భక్తుల సహకారంతో గత కొన్ని రోజులుగా జరుగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమం వచ్చే ఆదివారం ముగుస్తుంది. ఆదివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి హాజరై ప్రజలు ఉద్దేశించి ప్రసంగిస్తారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నార్పల తిక్కయ్య స్వామి భాగవత భక్త సమాజం అధ్యక్షుడు తీగల నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు వేల్పుల శంకర్ రెడ్డి, పూజారి రాచమల్ల సాంబశివరెడ్డి, శ్రీ సద్గురు రాధాస్వామి ఆశ్రమం ముఖ్యులు సోమశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితర ఆశ్రమ భక్తులు దగ్గరుండి భాగవత సప్తాహ కార్యక్రమానికి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. భాగవతం సప్తహ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్. పి. మల్లారెడ్డి, కేశవరెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి రథోత్సవం

శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం.ల

వేలాదిగా తరలి వచ్చిన భక్తులు





ఉరవకొండ ప్రతినిధి ఏప్రిల్ 02 యువతరం న్యూస్:పట్టణంలోని ప్రసిద్ధ, పురాతన చరిత్ర కలిగిన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో రథోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారు జామునుండే స్వామివారి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చి సంప్రదాయ వాద్యాల నడుమ రథంపై ప్రతిష్ఠించారు. అనంతరం ఓం నమశ్శివాయ అనే భక్తుల మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. వేలాది మంది భక్తులు పాల్గొని రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల "ఓం నమఃశివాయ" నామస్మరణలతో ఆ ప్రాంతం మార్మోగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మొత్తంగా రథోత్సవం భక్తి, శ్రద్ధల నడుమ కమణీయంగా సాగింది.

## బండి వెనక బండి తిరిగి వచ్చిందండి






కోడుమూరు ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం నుంచి ఆలూరు, ఆదోని , పత్తికొండ , ఎమ్మిగనూరు , మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గం లోని పలు గ్రామాలలోని కూలీలు ఉపాధి కరువై గత నాలుగు నెలల క్రితం గుంటూరు , తెలంగాణ ప్రాంతాలకు వలసలు వెళ్లి కూలీ చేసి గత వారం రోజుల నుంచి తమ సొంత గ్రామాలకు తిరుగు ప్రయాణం అవుతున్నారు. ఒకపక్క మితిమీరుతున్న ఎండలు , మరోపక్క ముగిసిన పంట కాలం ఇటువంటి తరుణంలో రైతు కూలీలు తమ సొంత ఇంటి బాట పట్టారు. తమ గ్రామాలలో పంట పొలాలు పూర్తిగా వర్షాభావం పై ఆధారపడిన భూములని వర్షాలు సమయానికి వస్తే తప్ప పంటలు సరిగ్గా పండవని వర్షాకాలం తర్వాత ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోవడం కోసం రైతు కూలీలుగా వలసలు వెళుతున్నామని ప్రభుత్వం తమకు స్థానికంగా ఉపాధి కొరకై పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వలసలు వెళ్లే పరిస్థితి ఉండదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని రైతు కూలీలు ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కూలీలు అభిప్రాయపడుతున్నారు.

## అమరావతి రాజధాని బిల్లు ఆమోదం ఘనంగా సంబరాలు



జీలుగుమిల్లి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో ఆనందోత్సాహాల మధ్య సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు దీపాలు వెలిగించి హర్షం వ్యక్తం చేస్తూ ఈ చారిత్రాత్మక విజయాన్ని స్వాగతించారు. ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇచ్చి ఆమోదానికి కీలక పాత్ర పోషించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమరావతి రాజధాని బిల్లు ఆమోదం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రానికి స్థిరమైన పరిపాలనకు పునాది వేస్తుందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రజల దీర్ఘకాల ఆశలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, ఉపాధ్యక్షుడు కొప్పుల శ్రీకాంత్, కూటమి నాయకులు తమ్మన సాంబశివరావు, సరియం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ హాస్టల్‌పై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ





జీలుగుమిల్లి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : జీలుగుమిల్లిలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాల వసతి గృహాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలన జరిపిన ఆయన, ముఖ్యంగా భోజన వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. వసతి గృహంలో విద్యార్థినులకు అందించే ఆహారం మెనూ ప్రకారం సరైన విధంగా అందుతున్నదా లేదా అన్న అంశాన్ని స్వయంగా పరిశీలించి, వంటశాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలను గమనించి, ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ఆహార నాణ్యతలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా సహించబోమని కఠినంగా హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూ అమలు చేయడం ప్రతి వార్డెన్ బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి విద్యా ప్రగతికి బాటలు వేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు మరింత తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అవసరమైన సౌకర్యాలు తక్షణమే కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ మరియు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య (కె 9) ప్రైమరీ విద్యార్థుల అద్భుత ప్రతిభ

అంతర్జాతీయ వేదికలపై విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి

ఒలంపియాడ్స్ ఒక అద్భుతమైన అవకాశం

శ్రీ చైతన్య స్కూల్స్ ఏజిఎం.సురేష్






కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 2: యువతరం న్యూస్: ఒలంపియాడ్ టాలెంట్ సెర్చ్ పోటీ పరీక్షలలో కర్నూలు నగరంలోని శ్రీరామ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల(కె 9)ప్రైమరీ విద్యార్థులు సత్తా చాటారని ఏజీఎమ్ సురేష్ బ గురువారం నాడు పత్రికాముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ పరీక్షలలో తమ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 177 మంది విద్యార్థులు ప్రతిభ చాటారని అందులో రెండవ బహుమతిని ఒకరు, మూడవ బహుమతిని ఒకరు, నాలుగవ బహుమతిని ఒకరు అంతేకాకుండా 25 గోల్డ్ మెడల్స్ 9 స్పెషల్ ప్రైజెస్ మరియు గోల్డ్ మెడల్స్,25 కన్సోలేషన్ ప్రైసెస్ కైవసం చేసుకుని తమ శ్రీ చైతన్య పాఠశాల యొక్క సత్తా చాటారని పేర్కొన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ ఐ వెంకటేశ్వర్లు ప్రతిభ చూపిన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్ లు, మెరిట్ సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రమణయ్య, ప్రిన్సిపల్ అన్నపూర్ణమ్మ, అకాడమిక్ డీన్ లోకేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా ముగిసిన 'రిజువెన్ మెడికేర్' ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) వ్యాలిడేషన్ పరీక్షలు



కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మరియు ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ (ఐ .ఏ .ఎస్ ) మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'నేషనల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్' లో దేశవ్యాప్తంగా వచ్చిన 300 దరఖాస్తులలో 18 వినూత్న కంపెనీలను ఎంపిక చేయడం జరిగింది. ఆ జాబితాలో చోటు దక్కించుకున్న 'రిజువెన్ మెడికేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' (రోజువెన్ మెడికరే ఇండియా ప్రవేట్ లిమిటెడ్ ) సంస్థకు తమ 'కార్డియో స్లీవ్' (కార్డీఓ స్లీవ్ ) పరికరం యొక్క పనితీరును కర్నూలు జిజిఎచ్ లో పరీక్షించే అవకాశం లభించింది. ఈ 'కార్డియో స్లీవ్' పరికరం కేవలం 30 సెకన్లలోనే గుండె వైఫల్యాలను (హార్ట్ ఫెయిల్యూర్ ) గుర్తించి తక్షణ నివేదికలను అందిస్తుంది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె . వెంకటేశ్వర్లు మాట్లాడుతూ :- "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో మా ఆసుపత్రిలో జరిగిన 'కార్డియో స్లీవ్' వ్యాలిడేషన్ పరీక్షలు అత్యంత విజయవంతంగా పూర్తయ్యాయి అన్నారు. కేవలం 30 సెకన్లలోనే గుండె సమస్యలను 93% ఖచ్చితత్వంతో గుర్తించడం నిజంగా అద్భుతం అన్నారు. ఇటువంటి అత్యాధునిక ఏఐ సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల సామాన్య రోగులకు అత్యవసర సమయాల్లో వేగవంతమైన వైద్య సేవలు అందుతాయని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె . వెంకటేశ్వర్లు తో పాటు కార్డియాలజీ అసోసియట్ ప్రొఫెసర్ డా.ప్రశాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.రవి కిరణ్, రిజువెన్ మెడికేర్ ప్రతినిధులు బాలాజీ లంక, ఉమా మహేష్ కట్టా మరియు కుమారి శాంతి పచ్చిపాల లు పాల్గొన్నారు.

## రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ బుక్ లు పంపిణీ



కొత్తపల్లి ఏప్రిల్ 2 యువతరం న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే లో భాగంగా పూర్తయిన కొత్తపల్లి మండలం పరిధిలోని బట్టువారిపల్లి గ్రామంలో గురువారం తాసిల్దార్ ఉమారాణి గ్రామ సభ నిర్వహించి టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ చేతుల మీదుగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులు రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. రైతులకు రాజముద్రత కూడిన పట్టాదారు పాస్బుక్ లో ప్రభుత్వం అందిస్తుందని భూమి యాజమాన్య హక్కులకు సంబంధించి రైతుల్లో ఉన్న సందేహాలను తొలగించే లక్ష్యంతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల రూపకల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రైతులను నుంచి ఇకెవైసి ప్రక్రియ పూర్తి చేసి, తప్పులు లేవని నిర్ధారించుకున్న తర్వాతే పాస్ పుస్తకాలు ముద్రణకు పంపించామని అన్నారు. గ్రామంలో 53 మంది రైతులకు పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న, మండల ఆర్ ఐ బాబుమియా వీఆర్వో శ్రీనివాసులు నాయకులు సామి రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారులకు హెల్మెంట్ తప్పనిసరి

ఎస్ఐ జయశంకర్



కొత్తపల్లి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ సూచించారు. అయన గురువారం.సాయంత్రం కొత్తపల్లె గ్రామంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఆటోలు, కార్లు, ఇతర భారీ వాహనాలు నడిపే వాహన చోదకులు లైసెన్స్తో పాటు అన్నిరకాల ధృవపత్రాలు తమవద్ద ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన చర్చి ప్రతిష్టకు నరవ రమాకాంత్ రెడ్డి 50,000 విరాళం

సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం తప్పకుండా చేస్తాం

టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి వెల్లడి



పెద్దకడబూరు ఏప్రిల్ 2 (యువతరం న్యూస్) : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో నిర్మించిన నూతన సీఎస్ఐ చర్చి ప్రారంభోత్సవం మే నెల 4,5,6 తేదీలలో ప్రారంభోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి రూ.50,000 రూపాయలు సంఘ పెద్దల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు గురువారం విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 66.02 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



పెద్దకడబూరు ఏప్రిల్ 2 (యువతరం న్యూస్) : మంత్రాలయం అభివృద్ధికి శ్రీ గురుసార్వభౌముల ఆశీస్సులతో భారీ అడుగు వేసిన టీడీపీ ఇంచార్జ్ మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుధేంద్ర తీర్థుల స్వామీజీ ఆశీస్సులతో మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి మరొక కీలక ముందడుగు పడింది. గురువారం మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మొత్తం ?66.02 కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు రహదారి అభివృద్ధి పనులకు ఘనంగా భూమి పూజ చేశారు. ఎమ్మిగనూరు నుండి మాలపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4.80 కోట్లు జలవాడి మరియు కమ్మలదిన్నె సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.2.40 కోట్లు మంత్రాలయం బైపాస్ చెట్నీపల్లి నుండి కల్లూదేవకుంట రహదారికి రూ.59 కోట్ల నిధులతో పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. మంత్రాలయం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు మరియు ప్రాంతీయ పురోగతిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న,రమాకాంత్ రెడ్డి ఈరన్న,హనుమంతు రెడ్డి, విజయ్, వెంకన్న, ముకన్నా, చావిడి వెంకటేష్, ఆర్.లక్ష్మయ్య, వరదరాజు,హనుమంతు, మల్లయ్య, బీమయ్య,రాఘన్న, జనసేన మండల నాయకులు యేసేబు మరియు రెండు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతరం న్యూస్ The Voice of youth



# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి. బహుజన సమాజ్ పార్టీ డిమాండ్

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం.



కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్ : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని మరియు పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం పెద్ద పేట గ్రామంలో జరిగిన సంఘటనలో భాగంగా 42 మంది దళిత క్రైస్తవులపై కేసును ఎత్తివేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు నిరాకరించడం అనేది తీవ్ర అన్యాయం అని బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. భారతదేశంలో అమలులో ఉన్న రాజ్యాంగంలో (షెడ్యూల్డ్ క్యాస్ట్) ఆర్డర్, 1950 కారణంగా క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సీ హోదా నిరాకరించబడటం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని పార్టీ అభిప్రాయపడింది. మతం మారినా దళితులపై సామాజిక వివక్ష మారడం లేదని, ఈ విషయాన్ని రంగనాథ మిశ్రా కమిషన్ కూడా స్పష్టంగా సూచించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో, దళిత క్రైస్తవులకు వెంటనే ఎస్సీ హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే, పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గము ఆకివీడు మండలము పెద్దపేట గ్రామంలో జరిగిన ఘటనను పార్టీ తీవ్రంగా ఖండించింది. శ్రీరామ నవమి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు బొంతలమ్మ దేవాలయానికి వెళ్లి అక్కడ శ్రీరాముని దేవాలయం నిర్మిస్తామని చెప్పి, అక్కడి దళిత క్రైస్తవులతో గొడవకు దిగడం తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొంది. ఈ ఘటనలో బాధితులైన దళిత క్రైస్తవులపైనే కేసులు నమోదు చేయడం అన్యాయం అని, వెంటనే ఆ కేసులను ఉపసంహరించుకోవాలని, అసలు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి మరియు బొంతేలం దేవాలయం గొడవలో 42 మంది దళిత క్రైస్తవుల పైన నమోదు చేసిన కేసును ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ గారికి మెమొరెండం ఇచ్చే కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్చార్జ్ గాడి అరుణ్ కుమార్, కర్నూలు జిల్లా సలహాదారు సుంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, కర్నూలు జిల్లా సిటీ కన్వీనర్ సాధిక్ భాష, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆంధ్రి బంగారప్ప, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులు భాష అమిలీవాలా ఫయాజ్ భాష, కర్నూల్ నియోజకవర్గం అధ్యక్షులు మధుకర్, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ నాగన్న, జిల్లా బివిఎస్ఎఫ్ నాయకులు హనుమన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గం ట్రెజరర్, వీరేష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమన్నీ విజయవంతం చేశారు.

# దేశం మొత్తం అన్ని పార్టీలు అమరావతి బిల్లుకు మద్దతు తెలపడం చారిత్రాత్మక ఘట్టం ....









## ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డి....

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 02 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండల కేంద్రం లో రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతి బిల్లును లోకసభ మరియు రాజ్యసభ నందు ఆమోదం పొందిన సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి సంబరాలు పెద్దఎత్తున నిర్వహించారు ముందుగా రాజ్యంగా నిర్మాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి , జ్యోతిరావ్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు . ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ అమరావతి అంటే మరణం లేనిది అని , ఒకే రాష్ట్రం ఒకే రాజధాని ప్రజల రాజధానిగా నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా శంకుస్థాపన చేసిన గత ప్రభుత్వం జగన్ అధికారం లోకి వచ్చిన వెంటనే మూడు రాజధానులు అని మోసం చేసి నేడు ఏవేవో చెబుతున్నది ఇక ఎవరు వచ్చిన అమరావతి ను ఇంచు కూడా మెదపలేరు అని అన్నాడు . ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనారు .

# రుద్రవరం పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్ ఇష్టారాజ్యం

## రోజుల తరబడి విధులకు గైర్హాజరు






ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్: నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు బాగా దెబ్బతిన్నాయి. పీహెచ్సీలో విధులు నిర్వర్తిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమాచారం ప్రకారం, ఆమె నెలలో కేవలం ఆరు లేదా ఏడు సార్లు మాత్రమే ఆస్పత్రికి వచ్చి, రిజిస్టర్లలో ఒకేసారి సంతకాలు చేస్తారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీని కారణంగా పీహెచ్సీ పరిధిలో రోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా అత్యవసర పరిస్థితుల్లో కూడా ఆస్పత్రిలో డాక్టర్ లేకపోవడంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. స్టాఫ్ నర్సులే చికిత్సలు నిర్వహించే పరిస్థితి రావడం వల్ల వైద్య సేవల నాణ్యత దెబ్బతినడమే కాకుండా, రోగుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్డ్యూటీలు నిర్వర్తించకపోవడం, సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రభుత్వ వైద్య రంగంపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోతోందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం నుంచి భారీ వేతనాలు తీసుకుంటూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు యంత్రం డాక్టర్ నియంత్రణలో ఉండటంతో ఇంటి నుంచే హాజరు వేసుకునే పరిస్థితి కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. పైస్థాయి అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని రుద్రవరం పీహెచ్సీలో పరిస్థితిని సరిదిద్దాలని, ప్రజలకు సరైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రాజధాని అమరావతిపై కమ్ముకున్న చీకట్లు తొలగిపోయాయి

## ఇది ఒక చారిత్రాత్మకమైన రోజుగా గుర్తుండిపోతుంది


## దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు





అమడగూరు,ఏప్రిల్2 ( యువతరం న్యూస్ ) : అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం ద్వారా రాజధానిపై కమ్ముకున్న చీకట్లు తొలగిపోయాయని కూటమి నాయకులు అన్నారు. పార్లమెంటులోని ఉభయ సభల్లో ఆమోదం తర్వాత కలిసి సంబరాలు చేసుకున్నారు అమరావతికి వెలుగులు వచ్చాయన్న సంకేతంగా గురువారం రాత్రి అమడగూరు,మండలంలో మహమ్మదా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మరియు మహమ్మదాబాద్ లో,కొవ్వొత్తుల దీపాలు వెలిగించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఇది ఒక చారిత్రాత్మకమైన రోజు అని అన్నారు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష మేరకు ఇక అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందన్నారు రైతులు ఎంతో త్యాగంతో 30 వేల ఎకరాల భూమిలిస్తే జగన్మోహన్ రెడ్డి అమరావతిలో విధ్వంసం సృష్టించారన్నారు గత సార్వత్రిక ఎన్నికల్లో జగన్ కు గట్టిగా బుద్ధి చెప్పినా ఆయన తీరు మారలేదన్నారు మావిగన్ పేరుతో ఇంకో ప్రతిపాదన తీసుకురావడం ఆయన కుట్రలకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి తీరు గురించి అర్థం చేసుకున్నారన్నారు. ఇక ఎవరు వచ్చినా అమరావతిని కదిలించలేరని ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన రోజని అన్నారు. కోవొత్తుల వెలిగించి ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో,టిడిపి నాయకులు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, షబ్బీర్ భాష, సర్వేయర్ సురేంద్ర, డీలర్ గాయత్రి టైలర్ రామాంజులు, అశోక్, నాయకులు మహమ్మదాబాద్ నాయకులు నాగేందర్ రెడ్డి, ప్రసాద్, రెడ్డప్ప, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గుడ్ ఫ్రైడే త్యాగానికి ప్రతీక



(చినుకు లు ప్రక్రియ లో.....) 1. శిలువలో త్యాగం మనసులో ప్రేమ దయ కరుణబాధలోనూ క్షమాగుణం .......అదే ఏసుప్రభు వు సందేశం

2. రక్త బిందువులో బాధలు నడుమ ప్రేమ గీతం శిలువపై త్యాగం ముల్లుల కిరీటంలోనూ మహిమ వెలిగింది .... అదే త్యాగానికి మార్గం.

3. చీకట్లో వెలుగులు చూసిన రోజు క్షమతో గెలిచిన త్యాగం కన్నీటి చుక్కల్లో కరుణ సందేశం.... అది ప్రపంచానికి కొత్త మార్గం


4. ప్రేమ మార్గమే ఆయనశక్తి త్యాగమే ఆయన గాధ శిలువ చెప్తోంది ప్రేమించు క్షమించు.......శిలువపై నిలిచిన శాంతి రూపం నడక కవి నల్లా నరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

# రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ



వెల్దుర్తి ఏప్రిల్ 2 యువతరం న్యూస్: వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం గురువారం జిల్లా నాయకులు గోమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యం. రామాంజనేయులు, కోదండపాణి మరియు వీఆర్వో వాణి ఆధ్వర్యంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల భూముల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కీలకమని తెలిపారు. రైతులు ఈ పాస్ పుస్తకాల ద్వారా తమ భూములపై పూర్తి హక్కులను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం సేవలకు ప్రశంసలు



జీలుగుమిల్లి ఏప్రిల్ 2 యువతరం న్యూస్: దర్భగూడెం గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా వారిని, వార్డు సభ్యులను వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో గురువారం దర్భగూడెం సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సున్నం ఉషారాణి, ఉప సర్పంచ్ రాఘవరెడ్డి, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి ని ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. రాంబాబు మాట్లాడుతూ, గత ఐదేళ్లలో సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సర్పంచులు, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేశారని కొనియాడారు.వాలంటీర్ల సేవల ద్వారా ప్రతి అర్హుడికి పథకాలు చేరేలా సర్పంచులు కీలక పాత్ర పోషించారని చెప్పారు. గ్రామాల్లో పారదర్శక పరిపాలన కొనసాగడంలో వారి సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన ప్రజాప్రతినిధుల కృషి ప్రశంసనీయం అని, భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాపదిన్నే సర్పంచ్ రామిరెడ్డి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి







(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 2 యువతరం న్యూస్) : డోన్ మండలం యాపదిన్నె గ్రామ సర్పంచ్ రామిరెడ్డి సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని యాపదిన్నె గ్రామంలో గ్రామ ప్రజలు ఆయనకు భారీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి హాజరయ్యారు.గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి గ్రామ ప్రజలకు దాదాపుగా మూడు వందలకు పైగా కుట్టు మిషన్లు,100కు పైగా మందు పంపులను సుబ్బారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఆర్థిక శాఖ మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి సర్పంచ్ గా రామిరెడ్డి పోటీ చేసినప్పుడు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని కానీ అవి ఏవి లెక్కచేయకుండా నేను కోట్ల కుటుంబం ఎంత చెప్పినా వినకుండా సర్పంచుగా పోటీ చేసి సర్పంచ్ గా గెలుపొందాడని నేను ఎంత చెప్పినా వినకుండా నేను మా గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచిగా గెలుపొంది మీ దగ్గరకు వస్తానని చెప్పి మీ అందరి యొక్క ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలిచాడాని మీ ఆపదిన్నె గ్రామంలో ఏ సమస్య ఉన్న ఆ సమస్యను తీర్చేంతవరకు వదిలేవాడు కాదని సర్పంచ్ గా రామ్ రెడ్డి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం గ్రామ ప్రజలు ఆయనను గెలిపించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. సర్పంచ్ రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోలీసులకు మధ్య గ్రామ ప్రజలపై నమ్మకంతో నేను సర్పంచ్ గా పోటీ చేశానని కానీ గ్రామ ప్రజలంతా నాపై ఉన్న నమ్మకంతో నన్ను సర్పంచ్గా గెలిపించాలని నేను గ్రామ ప్రజల యొక్క సహాయ సహకారాలను ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ అధ్యక్షుడు చాటకొండ శ్రీనివాసులు,ధర్మవరం చిన్న నాగిరెడ్డి,హనుమంత రెడ్డి,ఆర్.యి.రాఘవేంద్ర,గండికోట రామసుబ్బయ్య,అడ్వకేట్ మధు గౌడ్,గంధం శ్రీను,ఉంగరాని గుండ్ల మద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత ఐదు కోట్ల ఆంధ్రుల కల సాకారం...

## అమరావతి రాజధాని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరూ కదిలించలేరు...

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం వ్యక్తం....



బుక్కరాయసముద్రం ఏప్రిల్ 02 యువతరం న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఘనంగా హర్షం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ప్రారంభమైన ఈ దివ్య ముహూర్తం ఐదు కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొత్త ఆశ రేపిందని ఆమె అన్నారు. “అమరావతి పై ఇప్పుడు చట్ట ముద్ర పడింది... ఇక ఆ రాజధానిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరూ కదిలించలేరు. ప్రజల త్యాగంతో నిర్మించిన ఈ రాజధానికి ఎవరైనా నష్టం చేయాలని చూస్తే ప్రజలే సమాధానం చెప్తారు” అని స్పష్టం చేశారు. ఇంతకాలం అమరావతి రైతులను మభ్యపెట్టి, రాజధానిపై అప్రజాస్వామిక ప్రయోగాలు చేసిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం కలలో కూడా జరగదు. ప్రజలు ఇచ్చిన తీర్పు స్పష్టం --- అభివృద్ధి రాజధాని అమరావతి తప్ప మరొకటి కాదు అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. అలాగే అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడానికి పోరాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పాలనాపరమైన అంకితభావాన్ని ఆమె ప్రశంసించారు. అమరావతి చట్టబద్ధత కోసం నిరంతరం శ్రమించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “విభజన బాధల నుండి ముందుకు వచ్చిన నవ్యాంధ్రకి అమరావతి అజరామరమైన గుర్తు... ఇది కేవలం నగరం కాదు, ఆంధ్రుల ఆత్మగౌరవం” అని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ అన్నారు. “ఇక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం స్పష్టమైంది. అమరావతి నుంచి ప్రపంచం వైపు అడుగులు వేయడానికి సమయం వచ్చేసింది. ప్రజల స్ఫూర్తితో, రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుంది” అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.

# పెన్నఅహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





ఉరవకొండ ప్రతినిధి ఏప్రిల్ 02 యువతరం న్యూస్ :-మండల పరిధిలోని పెన్నఅహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర ఆర్థిక ట ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గురువారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదఆశీర్వాదం, తీర్థప్రసాదాలను మంత్రికి ఆలయ అర్చకులు అందజేశారు. తదనంతరం ఆలయ పరిసరాలను, కోనేరును మంత్రి పరిశీలించారు, ఆ తరువాత పెన్నఅహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, ఆయా శాఖల అధికారులతో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు.

# క్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ అందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు

## ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి .



ఉరవకొండ ప్రతినిధి ఏప్రిల్ 02 యువతరం న్యూస్:- ఏసుక్రీస్తు సిలువ త్యాగాన్ని, ప్రేమను స్మరించుకునే పవిత్ర దినం గుడ్ ఫ్రైడే అని. పాప విముక్తి కోసం ఆయన చేసిన త్యాగం మానవాళికి నిత్యజీవం మార్గాన్ని చూపిస్తుందని. ఈ పవిత్రమైన రోజు మనకు క్షమాగుణం, దయ మరియు నిస్వార్థ ప్రేమను గుర్తుచేస్తుందని ఎమ్మెల్సీ వై శివరామరెడ్డి తెలిపారు. క్రైస్తవ సోదరులు పరమ పవిత్రంగా భావించే గుడ్ ఫ్రైడే పర్వదిన సందర్భంగా ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి గురువారం నాడు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. యేసుక్రీస్తు త్యాగనిరతి మనకు ప్రేమ, ఓర్పు, మరియు క్షమాగుణాన్ని నేర్పుతుంది. ఆయన ఆశీస్సులు మనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుందామని ప్రతి ఇల్లు, ప్రతి హృదయం ఆనందంలో నిండాలని ఆ భగవంతుని కరుణా కటాక్షములు అందరిపై కురవాలని ఆశిస్తూ, అనంతపురం జిల్లా క్రైస్తవ సోదరులు మరియు ఉరవకొండ నియోజకవర్గం క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి గారు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.


# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి

## కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం




పాములపాడు ఏప్రిల్ 02 యువతరం న్యూస్ :- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇంచార్జి శ్రీ శివానంద రెడ్డి మరియు నందికొట్కూరు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ గిత్త జయసూర్య ఆదేశాల మేరకు పాములపాడు మండల కేంద్రంలో రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించినందుకు కొవ్వత్తుల ప్రదర్శనతో మద్దతు తెలపడమైనది. ఈ కార్యక్రమంలో ఎిఎ కెనాల్ ఐజ మద్దూరు తిమ్మారెడ్డి, సొసైటీ చైర్మెన్ రాయపాటి గోవిందు, మండల నాయకులు కృష్ణయ్య,మండల ూజ సెల్ అధ్యక్షుడు లింగాల నాగరాజు, మండల తెలుగుయువత అధ్యక్షుడు కరీంబాష,దీజ సెల్ మండల అధ్యక్షుడు మోహన్ గౌడ్, వేంపెంట సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర రావు,ూజ సెల్ మండల ఉపాధ్యక్షుడు రవీంద్ర, రాయపాటి మల్లికార్జున, శేఖర్ బోగల్ల,ఖ నరసింహ,వీ శేఖర్,ఖ అశోక్, రామకృష్ణ, రాజు రవి , అన్సర్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

# మీరు పొడవుగా ఉంటారా అయితే మీకు క్యాన్సర్ ముప్పు పొంచిఉన్నట్లే!



పొట్టిగా ఉండేవారితో పోలిస్తే కాస్తంత పొడవు ఉంటే ఆ ఆత్మవిశ్వాసమే వేరుగా ఉంటుంది. అయితే పొడవు మన పాలిట శాపంగా మారుతుందని తాజా అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది. ఎత్తు ఎక్కువ ఉన్నవారికి క్యాన్సర్ ముప్పు అధికమని 'యూకే మిలియన్ విమెన్ స్టడీ' తేల్చింది. తాము అధ్యయనం చేసిన 17 మంది పొడుగు వ్యక్తులలో 15 మంది క్యాన్సర్ బాధితులేనని తెలిపింది. పొట్టి వారితో పోలిస్తే పొడవుగా ఉన్న వారు త్వరగా క్యాన్సర్ బారినపడతారని అధ్యయనం పేర్కొన్నది. పొడుగు వ్యక్తులు పాంక్రియాస్, ఓవరీ, ప్రొస్టేట్, కిడ్నీ, స్కిన్ (మెలానోమా), బ్రెస్ట్ (మెనోపాజ్ ముందు, వెనక), పెద్దపేగు, యుటెరస్ (ఎండోమెట్రియం) వంటి క్యాన్సర్ల బారినపడే అవకాశం ఉన్నదని వరల్డ్ క్యాన్సర్ రిసెర్చ్ ఫండ్ తెలిపింది. పెరిగే ప్రతి 10 సెంటీమీటర్ల ఎత్తుకు క్యాన్సర్ వచ్చే ముప్పు 16 శాతం ఉంటుందని వివరించింది.

### ఎత్తుకు క్యాన్సర్‌కు సంబంధం ఏమిటి?

ఎత్తు ఎక్కువగా ఉన్న వారిలో కణాలు పెద్ద సంఖ్య లో ఉంటాయి. క్యాన్సర్ ముప్పుకు ఇది కూడా ఒక కారణం. పొడవు ఎక్కువగా ఉన్న వ్యక్తులలో ఎక్కువ కణాలతో పొడవాటి పెద్ద పేగు ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్‌కు కారణం అవుతుంది. ఒక కణం విభజనకు గురై కొత్త కణం తయారైనప్పుడు ఏర్పడే జన్యువులు దెబ్బతినడం వల్ల కూడా క్యాన్సర్ అభివృద్ధి చెందుతుంది. ఇలా ఎక్కువ సార్లు జన్యువులు దెబ్బతింటే క్యాన్సర్ రిస్క్ కూడా ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కొన్ని పరిశోధనల ప్రకారం పొడవాటి వ్యక్తులలో పెద్ద మొత్తంలో కణాలు క్యాన్సర్ అభివృద్ధికి కారకంగా మారతాయి. ఇన్సులిన్ లాంటి గ్రోత్ ఫ్యాక్టర్ 1 (ఐజీఎఫ్-1) హార్మోన్ వల్ల కూడా క్యాన్సర్ బారినపడే అవకాశం ఉన్నది. అయితే, ఐజీఎఫ్-1 స్థాయిలు సగటు కంటే ఎక్కువగా ఉంటే ప్రొస్టేట్, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

# షేక్ హసీనాపై మరో ఐదు హత్య కేసులు నమోదు



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా ఆమెపై మరో ఐదు హత్య కేసులు నమోదయ్యాయి. హసీనాతోపాటు మాజీ మంత్రులు, అనుచరులపై ఈ కేసులు నమోదైనట్లు స్థానిక మీడియా నివేదించింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా యువత ఆందోళనల నేపథ్యంలో దేశం విడిచి వెళ్లిన మాజీ ప్రధాని హసీనా.. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆ అల్లర్ల సమయంలో ఐదుగురిని చంపినందుకు పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా, ఆమె కేబినెట్‌లోని మాజీ మంత్రులపై ఈ హత్య కేసులు నమోదైనట్లు సదరు మీడియా వెల్లడించింది. దీంతో ఇప్పటి వరకూ హసీనాపై నమోదైన కేసుల సంఖ్య 89కి పెరిగింది. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారడంతో.. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనంతరం ప్రాణాలను దక్కించుకునేందుకు సోదరితో కలిసి దేశం వీడారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. హసీనా దేశం వీడిన తర్వాత రాజకీయ అస్థిర పరిస్థితుల మధ్య బంగ్లాదేశ్‌లో నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే.

# ఎన్నికల్లో వినేష్ ఫోగట్‌ను కాంగ్రెస్ బరిలోకి దించనుందా?



కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సోమవారం సమావేశమై హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలకు 34 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. బుధవారం నాటికి తుది జాబితాను విడుదల చేస్తామని హర్యానా ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపక్ బబారియా తెలిపారు. వినేష్ ఫోగట్ చుట్టూ ఉన్న ఊహాగానాలకు కూడా మంగళవారంతో తెరపడుతుందని ఆయన అన్నారు. "ఈ రోజు, హర్యానా కోసం కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ 49 పేర్లతో జాబితాను సమర్పించింది. వాటిలో 34 ఆమోదించబడ్డాయి. మరో 15 పెండింగ్‌లో ఉన్నాయి" అని బబారియా చెప్పారు. 22 మంది (సిట్టింగ్) ఎమ్మెల్యేల పేర్లు కూడా క్లియర్ చేశామని, రేపు (మంగళవారం) సమావేశం కొనసాగుతుందని, రేపు మరుసటి రోజు తుది జాబితాను ప్రకటిస్తారని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు. సమీక్షా కమిటీకి కొందరి పేర్లను పంపామని, కాంగ్రెస్ హర్యానా యూనిట్ చీఫ్, లెజిస్లేచర్ పార్టీ లీడర్‌తో కూడిన ప్యానెల్ మంగళవారం వారి పేర్లను పిలుస్తుందని బబారియా చెప్పారు. రెండుసార్లకు మించి ఎన్నికల్లో ఓడిపోని, సర్వేల్లో పేర్లు వచ్చిన నాయకుల గెలుపు ప్రాతిపదికన అభ్యర్థిత్వానికి కొలమానాలు ఆధారపడి ఉన్నాయని ఆయన అన్నారు. సోమవారం ఆమోదించిన జాబితాలో మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా పేరు కూడా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మంగళవారం కూడా సమావేశం కొనసాగుతుందని, మిగిలిన 41 సీట్లపై చర్చ జరుగుతుందని బబారియా తెలిపారు. మొదటి జాబితాలో అందరి పేర్లను ప్రకటిస్తారా లేక కొన్నింటిని పెండింగ్‌లో ఉంచుతారా అనే ప్రశ్నకు బబారియా మాట్లాడుతూ.. అందరి పేర్లను కలిపి విడుదల చేస్తామని చెప్పారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 5కి ఎన్నికల సంఘం శనివారం వాయిదా వేసింది. శతాబ్దాల నాటి బిష్ణోయ్ కమ్యూనిటీ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరుగుతుందని ఎన్నికల సంఘం తెలిపింది.

## ఏపీ రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలోకి రూ.20,000..?



ఏపీ ప్రభుత్వం రైతులకి గుడ్ న్యూస్ చెప్పాలని రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ సంవత్సరం అన్నదాత సుఖీభవ స్కీం కింద 20,000 ఇవ్వాల్సి ఉంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇస్తున్న రూ. 6000 తీసేస్తే ఇంకా రూ.14000 చెల్లించాల్సి ఉంటుంది. ఈ డబ్బులు ఎప్పుడు ఇస్తారు అని రైతులు ఎదురుచూస్తున్నారు. ఏపీలో ఖరీఫ్ సీజన్ మొదలై ఇప్పటికే ముగిసే టైం వచ్చేస్తోంది. ప్రభుత్వం ఇవ్వాలనుకున్న డబ్బుల్ని నిజానికి పెట్టుబడి సహాయం అంటే పంట వేయకముందే ఇవ్వాలి. తద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తారు. కానీ ప్రభుత్వం ఆ పని ఇంకా చేయలేదు. అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడడం వలన రైతులకు ఇంకా ఈ సహాయం అందలేదు. ఏపీ ప్రభుత్వం ఇప్పటిదాకా సూపర్ సిక్స్ లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. మరో 10 రోజులు అయితే ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిపోతుంది. ఖజానాల్లో చూస్తే డబ్బులు లేవు. వరదలు వలన రైతులు వరద బాధితులకు సహాయం చేయడానికి చాలా డబ్బులు ఖర్చు అయిపోతుంది. అందుకని సూపర్ సిక్స్ పథకాల అమలు ఇంకా సవాలుగా మారనుంది. అధికారులు చెబుతున్న దాని ప్రకారం చూస్తే దసరా లేదా దీపావళి పండుగకు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించే అవకాశం కనబడుతోంది. ఈ సంవత్సరం రైతుల అకౌంట్లో 7,000 చొప్పున జమ చేసి మిగతా డబ్బును వచ్చే సంవత్సరం మార్చి 31 లోపు జమ చేస్తారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడడం వలన రైతులకు ఇంకా ఈ సహాయం అందలేదు. ఏపీ ప్రభుత్వం ఇప్పటిదాకా సూపర్ సిక్స్ లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. మరో 10 రోజులు అయితే ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిపోతుంది. ఇది జరిగితే ఖరీఫ్ రబీ తో సంబంధం లేకుండా డబ్బులు ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఇలా ఉండగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలైనా ఇంకా రైతు భరోసా పథకాన్ని అమలు చేయలేదు. దానికి సంబంధించిన గైడ్లైన్స్ ని రూపొందించే పనిలో ఉన్నారు, ఏపీ ప్రభుత్వం కూడా ఇలా గైడ్లైన్స్ ని రూపొందించాలి అనుకుంటే నిధులు విడుదల ఇంకా ఆలస్యం అవుతుంది. మరి ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

# కేసీఆర్ ముందుచూపు తప్పిన ముంపు ముప్పు లోతట్టు కాలనీల రూపురేఖలు మార్చిన ఎస్ఎన్‌డీపీ


**175 కాలనీల్లో వరద గండం తప్పించిన ఎస్ఎన్‌డీపీ**

**4 లక్షల కుటుంబాలకు ముంపు నుంచి శాశ్వత భరోసా**



విజన్ ఉండాలే కానీ ఎంతటి విపత్తునైనా సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు అక్షరాల నిరూపించింది. గడిచిన మూడు రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ మినహా ఖమ్మం, ఇతర పట్టణాల్లో వరద ముంపునకు జనం విలవిలలాడుతున్నారు. నిద్రలేని కాలరాత్రులు గడుపుతున్నారు. కూడు, గూడు లేకుండా జనం అల్లాడిపోతు న్నారంటే.. వరద ముంపు ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే రెండు సెంటీమీటర్ల వర్షానికే అతలాకుతలమయ్యే హైదరాబాద్ మహా నగరం..ప్రస్తుతం ఎంతటి వర్షపాతం నమోదైనా తట్టుకుంటున్నది. దీని కారణం ఎస్ఎన్‌డీపీ. ఈ ప్రాజెక్టు పూర్తయిన చోట వరద నీరు సాఫీగా నాలాల ద్వారా మూసీలోకి చేరుతున్నది. నాటి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నేడు మహా ఉపశమనం లభించింది. ఒకప్పుడు భారీ వర్షాలు, వరదలు వచ్చిన ప్రతి సందర్భంలోనూ హైదరాబాద్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవి. జనజీవనం అస్తవ్యస్తమయ్యేది. 2020 అక్టోబర్ నాటి కుండపోత వర్షాల తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమాన్ని (ఎస్ఎన్‌డీపీ) చేపట్టి.. మహానగర వరద ముంపు కష్టాలను శాశ్వతంగా దూరం చేశారు. సరిగ్గా వందేండ్ల తర్వాత అక్టోబర్ 2020 సంవత్సరంలో కురిసిన కుండపోత వర్షాలతో (20 సెంటీమీటర్లు) గ్రేటర్ జనజీవనం అతలాకుతలమైంది. ఇండ్లు, కాలనీల్లో వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు బతుకుజీవుడా అంటూ జీవనం సాగించారు. దాదాపు 40వేల కుటుంబాలు అల్లాడిపోయాయి. ఈ నేపథ్యంలోనే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భవిష్యత్‌లోనూ కుండపోత వర్షాలు కురిసినా.. ప్రజలకు వరద నీటి ప్రభావం లేకుండా ఉండేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నది. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అప్పటి పురపాలక శాఖ కేటీఆర్ సారథ్యంలో వ్యూహాత్మక నాలా అభివృద్ధి పథకానికి (ఎస్ఎన్‌డీపీ) శ్రీకారం చుట్టారు. ఎస్ఆర్‌డీపీ ఫేజ్-1 కింద రూ.985.45కోట్ల నిధులు మంజూరయ్యాయి. చెరువులు, కుంటలు, తూముల అభివృద్ధి తదితర పనులతో పాటు నాలాల విస్తరణ, ఆధునీకరణ, వర్షపు నీరు వెళ్లేందుకు మార్గాలు లేని చోట్ల కొత్త నిర్మాణాలు, కుచించుకుపోయిన చోట నాలా విస్తరణ, రహదారి కంటే ఎత్తున్న నాలాను సమతుల్యంగా చేయడం, వరద నీటి కాల్వల బలోపేతానికి చర్యలు చేపట్టారు. ఫలితంగా తొలి విడతగా చేపట్టిన ఎస్ఎన్‌డీపీలో భాగంగా 58 చోట్ల చేపట్టిన పనుల్లో 41 ప్రాంతాల్లో పూర్తయ్యాయి. 69.48 కిలోమీటర్ల పనుల్లో 42.48 కిలోమీటర్ల మేర పూర్తి కావడంతో 175 కాలనీలు లబ్ధి పొందాయి. 4 లక్షలకు పైగా కుటుంబాలు వరద ముంపు నుంచి శాశ్వతంగా భరోసా దక్కింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క చోటా నాలా పనులను పూర్తి చేయలేదు..పురోగతిలో ఉన్న వాటిని పట్టించుకోలేదు. నేటికీ 17 చోట్ల పనులు నత్తనడకన జరుగుతుండటంతో ఆ ప్రాంతాల్లో వరద కష్టాలు తప్పడం లేదు. రెండు రోజుల కిందట అల్లాపూర్, కూకట్‌పల్లిలో 20 ఇండ్లు నీట మునగడానికి నత్తనడకన సాగుతున్న నాలా పనులే నిదర్శమని అధికారులే పేర్కొనడం గమనార్హం.

# రాత్రి పడుకునే ముందు రెండు లవంగాలు తినండి, దీని తర్వాత ఏమి జరుగుతుందో మీరు నమ్మలేరు.



ఈ రోజు మనం మీ వంటగదిలో సులువుగా లభించే సహజసిద్ధమైన రెమెడీ గురించి చర్చిస్తాం – లవంగాలు. లవంగాల యొక్క అద్భుతమైన ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు, ఇది పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, ఈ వీడియోలో పురుషులకు, ముఖ్యంగా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్న పురుషులకు లవంగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాము.

### పురుషులకు లవంగాల వల్ల కలిగే ప్రయోజనాలు

లవంగాలలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కానీ పురుషుల విషయానికి వస్తే, లవంగం ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది:

**1.** శీఘ్ర స్కలనం: చాలా మంది పురుషులు శీఘ్ర స?లనం సమస్యతో బాధపడుతున్నారు, అందులో వారు సంభోగించిన ఒక నిమిషంలోపే స్కలనం చేయబడతారు, ఇది వారి సంబంధంలో అసంతృప్తిని సృష్టిస్తుంది. లవంగాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్యను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.

**2.** అంగస్తంభన: అంగస్తంభన సమస్యతో బాధపడే పురుషులకు కూడా లవంగం మేలు చేస్తుంది, ఇందులో వారి ప్రైవేట్ భాగాలలో ఎలాంటి టెన్షన్ ఉండదు. లవంగాలలో ఉండే క్రియాశీల పదార్థాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, పురుషులు ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన అంగస్తంభనలను సాధించడంలో సహాయపడతాయి.

**3.** స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది: తక్కువ స్పెర్మ్ కౌంట్ లేదా తక్కువ స్పెర్మ్ కౌంట్ ఉన్న పురుషులకు లవంగం ఒక అద్భుత పరిష్కారంగా నిరూపించగలదు. లవంగం స్పెర్మ్ కౌంట్‌ను పెంచడంలో మరియు వారి కార్యకలాపాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, తద్వారా పునరుత్పత్తి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

**4.** బ్లడ్ షుగర్ కంట్రోల్: యూజినాల్ అనే పదార్థం లవంగాలలో ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

**5.** క్యాన్సర్ నిరోధక లక్షణాలు: లవంగాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**6.** దంత ఆరోగ్యం: లవంగం పంటి నొప్పికి కూడా ప్రభావవంతంగా ఉంటుంది. నొప్పిగా ఉన్న దంతాల మధ్య ఒక లవంగాన్ని ఉంచడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

**7.** జీర్ణ ఆరోగ్యం: లవంగం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా మీరు తిన్న ఆహారం జీర్ణం అవుతుంది మరియు బాగా గ్రహించబడుతుంది.


**8.** నోటి దుర్వాసన: నోటి దుర్వాసన ఉన్నవారికి లవంగాలు నమలడం మేలు చేస్తుంది.

**9.** రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయకారి: లవంగం రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది, మీ శరీరాన్ని ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది.

### లవంగాలను ఎలా తీసుకోవాలి

ఈ ప్రయోజనాలను పొందడానికి, మీరు ప్రతిరోజూ రెండు నుండి మూడు లవంగాలను తినవచ్చు. మీరు దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో లేదా రాత్రి భోజనం తర్వాత పాలు లేదా నీటితో తీసుకోవచ్చు. లవంగాన్ని బాగా నమిలి మింగాలి. జాగ్రత్తజి లవంగాలు చాలా ప్రయోజనకరమైనవి అయినప్పటికీ, వాటిని అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో చికాకు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను నివారించడానికి, సిఫార్సు చేసిన పరిమాణంలో మాత్రమే తినండి.

# 2030 నాటికి ఈ 7 నగరాలు హఠాత్తుగా కనుమరుగవుతాయి!



మీరు కొన్నేళ్లుగా నివసిస్తున్న ఇల్లు లేదా నగరం అకస్మాత్తుగా ఒక రోజు అదృశ్యమవుతుందని మీకు తెలిస్తే మీరు ఏమి చేస్తారు ? కచ్చితంగా టెన్షన్ ఉంటుంది. అయితే ఇది మేం చెప్పడం లేదు. ఐపీసీసీ నివేదిక ఇదే చెబుతోంది. 2030 నాటికి గ్రహం మీద గణనీయమైన మార్పులు సంభవిస్తాయని అంచనా. వాతావరణ మార్పులపై మన ప్రభుత్వాల నుండి ఖచ్చితమైన చర్యను మేము ఆశించవచ్చు, కానీ చర్య తీసుకోకపోతే, కొన్ని నగరాలు అప్పటికి కొద్దికాలంలోనే అదృశ్యమయ్యే అవకాశం ఉంది. %ఖూజజ% నివేదికను పరిశీలిస్తే, పెరుగుతున్న వాతావరణ మార్పులు మరియు గ్లోబల్ వార్మింగ్ కారణంగా, ప్రపంచంలోని అనేక నగరాలు 2030 నాటికి మునిగిపోయే అవకాశం ఉంది. దాని గురించి తెలుసుకుందాం.

**ఆమ్‌స్టర్‌డామ్, నెదర్లాండ్స్**

పెరుగుతున్న జలాలను సూచించే సముద్ర మట్టం అంచనాలతో, ఆనకట్టలు మరియు కట్టలతో సహా నెదర్లాండ్స్‌లో వరద రక్షణ వ్యవస్థలు చాలా ముఖ్యమైనవిగా మారతాయి. శీతోష్ణస్థితి మార్పు మునిగిపోయే సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. న్యూ ఓర్లీన్స్ నీటి పెరుగుదలకు వ్యతిరేకంగా రక్షిత లెవీ వ్యవస్థపై ఆధారపడుతుంది. ఈ రక్షణలు లేకుండా, నగరం సముద్ర మట్టం పెరుగుదలకు మరింత హాని కలిగిస్తుంది మరియు నష్టం విపత్తుగా ఉండవచ్చు.

**హో చి మిన్ సిటీ, వియత్నాం**

హో చి మిన్ సిటీ యొక్క తూర్పు జిల్లా చాలా ప్రమాదంలో ఉంది. మెకాంగ్ డెల్టాతో పాటు నగరానికి కూడా ప్రమాదం పెరుగుతోంది. ఇది 2030 నాటికి మునిగిపోకపోతే, అది వరదలకు మరింత హాని కలిగిస్తుంది.

**వెనిస్, ఇటలీ**

వెనిస్ సముద్ర మట్టాలు పెరగడం మరియు దాని స్వంత మునిగిపోవడం అనే ద్వంద్వ సవాలును ఎదుర్కొంటుంది, ఇది సంవత్సరానికి 2 మిల్లీమీటర్ల చొప్పున పెరుగుతోంది. తీవ్రమైన వరదలు ఇప్పటికే నగరాన్ని ప్రభావితం చేశాయి మరియు వాతావరణ మార్పు తరచుగా అధిక ఆటుపోట్లకు కారణమవుతుందని భావిస్తున్నారు.

**బ్యాంకాక్, థాయిలాండ్**

నివేదికల ప్రకారం, థాయ్ రాజధాని వేగంగా మునిగిపోతోంది, సంవత్సరానికి 2-3 సెం.మీ. 2030 నాటికి, సముత్ ప్రకాన్, తా ఖమ్ మరియు దాని ప్రధాన విమానాశ్రయం, సువర్ణభూమి ఇంటర్నేషనల్ యొక్క ముఖ్యమైన భాగాలు మునిగిపోవచ్చు.

**మాల్దీవులుజి**

ద్వీప దేశం సముద్ర మట్టాలు పెరగడం గురించి చాలా కాలంగా తెలుసు మరియు సమస్యను పరిష్కరించడానికి తేలియాడే నగరాన్ని నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్‌తో సహా మాల్దీవుల రాజధాని కూడా అధిక ఆటుపోట్ల కారణంగా ప్రమాదంలో ఉంది.

**బస్రా, ఇరాక్**

షట్ అల్-అరబ్ నది వెంబడి ఉన్న ఇరాక్ యొక్క ప్రధాన నౌకాశ్రయ నగరమైన బస్రా, దాని సంక్లిష్టమైన కాలువలు, క్రీక్స్ మరియు చుట్టుపక్కల చిత్తడి నేలల కారణంగా సముద్ర మట్టాలు పెరిగే ప్రమాదం ఉంది. వెల్లుల్లి కూరగాయలా లేక మసాలా కాదా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన సరైన సమాధానం ఏమిటి? హరికేన్ పీడిత ప్రాంతంలో ఉన్న సవన్నా తీర కోత మరియు వరదల ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. ఉత్తరాన సవన్నా నది మరియు దక్షిణాన ఒగీచీ నది రెండూ నదిని దాటి ప్రమాదాన్ని పెంచుతాయి.

**భారతదేశంలోని కోల్‌కతాలో**

కోల్‌కతా ప్రస్తుతం గందరగోళంలో ఉన్న భారతీయ నగరం. ఇక్కడి అభివృద్ధి వల్ల చుట్టుపక్కల సారవంతమైన భూమికి భారీ నష్టం వాటిల్లుతోంది. దాని నిజమైన ప్రభావం వాతావరణంపై ఉంటుంది. దీంతో పెద్ద ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రుతుపవనాలు నష్టం కలిగిస్తున్నాయి.

**నగోయా, జపాన్**

చిన్న దేశం జపాన్‌ది కూడా ఇదే పరిస్థితి. ఈ దేశంలో ప్రకృతి ఇప్పటికే తన ప్రమాదకరమైన రూపాన్ని చూపించింది. సముద్ర మట్టాలు పెరగడం జపాన్ తీరప్రాంత నగరాలకు, ముఖ్యంగా పారిశ్రామిక నౌకాశ్రయం నగోయాకు ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా మే మరియు అక్టోబర్‌లలో టైఫూన్‌ల సమయంలో వాతావరణం మరింత తీవ్రంగా ఉంటుంది.

## ఇంకా పూర్తికాని పరీక్షలు సీపీగెట్ సీట్ల కేటాయింపు ఆలస్యం!



పీజీ ఫస్టియర్ సీట్ల భర్తీకి నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్(సీపీగెట్) సీట్ల కేటాయింపు ఆలస్యంకానుంది. ఇటు వర్షాలతోపాటు, ఇంకా పీజీ ఫస్టియర్‌లోని విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు పూర్తికాకపోవడంతో ఇప్పట్లో ఫస్టియర్ విద్యార్థులకు సీట్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్నది. సీపీగెట్ మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతున్నది. షెడ్యూల్ ప్రకారం 4న సీట్లను కేటాయించాల్సి ఉంది. అయితే ఇది అనుమానంగానే కనిపిస్తున్నది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఓ నాలుగైదు రోజులు ఆగి సీట్లను కేటాయించాలని అధికారులు భావిస్తున్నారు. 278 పీజీ కాలేజీల్లో 44వేలకు పైగా సీట్లుండగా, ఈడబ్ల్యూఎస్ సీట్లను కలుపుకుంటే వీటి సంఖ్య 50వేలకు చేరుతుంది. ఈ ఏడాది 73వేల మంది దరఖాస్తు చేసుకోగా, 61వేల మంది (94,.57శాతం) క్వాలిఫై అయ్యారు. కొంత కాలంగా పీజీ కోర్సుల్లో సీట్లు నిండటంలేదు. ఏటా 45శాతం సీట్లు మాత్రమే నిండుతున్నాయి. ఈ ఏడాది క్లినికల్ న్యూట్రిషన్, న్యూట్రిషన్ వంటి కోర్సుల్లో సీట్లు పెంచుకునేందుకు పలు కాలేజీలు ముందుకొచ్చాయి. దీంతో ఆయా కోర్సుల్లో స్వల్పంగా సీట్లు పెంచుకున్నట్టు అధికారులు తెలిపారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల సీట్ల భర్తీకి నిర్వహించే పీజీఈసెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌పై వర్షాల ఎఫెక్ట్ పడింది. రాష్ట్రంలో వర్షాలు, వరదల నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో విద్యుత్తు, ఇంటర్‌నెట్ సరఫరాలో అంతరాయం తలెత్తిన నేపథ్యంలో మొదటి విడత షెడ్యూల్‌ను అధికారులు సవరించారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ గడువు ముగియగా, మంగళవారం వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు. 4,5 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదుకు, 6న సవరణకు అవకాశామిచ్చారు. 9న సీట్లు కేటాయిస్తారు. 10 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్ట్‌చేయాల్సి ఉంటుంది. 10 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయి. కొన్ని ఎం ఫార్మసీ సీట్లకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంతవరకు అనుమతివ్వలేదు.

## అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శం ఎక్స్‌లో మేధావుల మధ్య చర్చ



అభివృద్ధి అంశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనుసరించిన విధానాలు, పరిపాలన విధానాలు ఆదర్శనీయమని, అవే తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపాయని సోషల్‌మీడియాలో ఆర్థికవేత్తలు, మేధావుల మధ్య ఆసక్తికర చర్చ కొనసాగుతున్నది. ఎక్స్ వేదికగా ముత్తుకృష్ణన్ అనే ఆర్థికవేత్త '2014 నుంచి 2023 వరకు తెలంగాణ సాధించిన అభివృద్ధిని భారతదేశంలోని మరే రాష్ట్రం సాధించలేదు. ఇది నా స్వంత పరిశోధనల నుంచి తెలుసుకున్నది. కేసీఆర్ గత దశాబ్ద కాలంగా తెలంగాణకు ఆర్థికంగా, సామాజికంగా అద్భుతమైన అభివృద్ధిని చేశారని నా పరిశోధనతో నేను నిర్ధారించాను. అయినప్పటికీ తెలంగాణ ప్రజలు ఎందుకు అలా తిరస్కరించారో నాకు తెలియడం లేదు' అని అభిప్రాయం వ్యక్తం చేశారు. దానిపై మరో ఆర్థిక, సామాజికవేత్త అర్వింద్ వారియర్ స్పందిస్తూ 'నేను 2021లో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల అభివృద్ధి నమూనాను పరిశోధించడం ప్రారంభించాను. 2014 నుంచి 2023 వరకు తెలంగాణ ప్రభుత్వం సాధించిన భారీ విజయాలను చూసి ఆశ్చర్యపోయా' అని వెల్లడించారు. వారిద్దరే కాదు ఆ పోస్టుపై అనేక మంది మేధావులు తెలంగాణ అభివృద్ధిపై పోస్టులు పెడుతూ తమ పరిశోధనలు, అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

# బ్లాక్ చీర కట్టులో సికిందర్ అందాలు



టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన షామా సికిందర్ అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించింది. బుల్లి తెరకు వెండి తెర స్థాయిలో అందాలు అద్దిన నటీమణుల్లో షామా సికిందర్ ఒకరు అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా వచ్చిన చిన్నా చితకా ఆఫర్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తూ వెండి తెరపైనా తనదైన సత్తా చాటేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం కావడంతో సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో కొనసాగింది. 16 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన షామా సికిందర్ ఇప్పటికీ బిజీ బిజీగా ఉంది. బుల్లితెర, వెండి తెర పై తనదైన ముద్ర వేయడం కోసం చాలా కష్టపడ్డ షామా సికిందర్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలతో అలరిస్తూ ఉంటుంది.ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా మూడు మిలియన్‌లకు ఎక్కువగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న షామా సికిందర్ రెగ్యులర్‌గా తన అభిమానుల కోసం అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈసారి చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా చూపు తిప్పనివ్వడం లేదు. సహజంగానే ముద్దుగుమ్మలు చీర కట్టులో చాలా అందంగా ఉంటారు. అలాంటిది షామా సికిందర్ తన అందమైన హొయలతో చీర కట్టులో అందాలను చూపిస్తే నెటిజన్స్ తట్టుకోగలరా.. ఖచ్చితంగా ఈ స్థాయి అందంను మునుపెన్నడూ చూడలేదు అంటూ తెగ కామెంట్స్ చేస్తూ ఫోటోలకు కామెంట్స్ చేస్తూ మిలియన్స్ లో లైక్స్, షేర్స్ ఇస్తున్నారు.బ్లాక్ చీర కట్టులో నడుము అందం చూపిస్తూ, క్లీ వేజ్ షో చేస్తూ ముద్దుగుమ్మ షామా సికిందర్ చేసిన ఈ షో కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇంత అందంగా ఉన్న షామా సికిందర్ ఎందుకు బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్స్ కి కనిపించడం లేదడు అంటూ చాలా మంది విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై అయినా ఈ అందాల ముద్దుగుమ్మకు అవకాశాలు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. సోషల్ మీడియాకే ఈమె అందం పరిమితం కాకుండా ముందు ముందు మరింతగా విస్తరించాలని, ముఖ్యంగా వెండి తెరపై ఈమె స్టార్‌గా వెలుగు వెలగాలని నెటిజన్స్ ఆకాంక్షిస్తున్నారు. మరి ముద్దుగుమ్మ వెండి తెర రీ ఎంట్రీలో అయినా సక్సెస్‌లు దక్కి, స్టార్‌డం దక్కనేనా చూడాలి. బుల్లి తెరపై చూసిన సక్సెస్ ఈమెకు వెండి తెరపై కలగాలని అంతా కోరుకుంటున్నారు.బాలీవుడ్ సినిమాల్లో నటించడంతో పాటు ఈమె సౌత్ సినిమా ఇండస్ట్రీలోనూ నటించాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఈమె హీరోయిన్‌గానే కాకుండా ఐటెం సాంగ్స్ లోనూ నటించే అవకాశాలు దక్కించుకోవడం అవసరం అని కొందరు అంటున్నారు. మొత్తానికి షామా సికిందర్ అందాల చీర కట్టు ఫోటోలకు చాలా పెద్ద ఎత్తున కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోల గురించి సోషల్ మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతోంది. పెద్ద హీరోల సినిమాల్లో నటించేందుకు ఈ మధ్య సీనియర్ హీరోయిన్స్‌కి ముఖ్య పాత్రల్లో నటించే అవకాశాలు దక్కుతున్నాయి.ఆ సినిమాల్లో ఆఫర్లు రావడం ఖాయం, అంతే కాకుండా వెబ్ సిరీస్‌ల్లోనూ ఈమె నటించే అవకాశాలు దక్కించుకోవచ్చు.

## బాస్ సినిమా.. ఇంకా ఆ ప్రాబ్లమ్ సెట్టవ్వలేదా?




ఏ సినిమానైనా ప్రొడక్షన్ పూర్తికాకముందే ఓటీటీ డీల్స్ క్లోజ్ చేసుకుంటున్నాయి. ఇక బడా స్టార్ల సినిమాలైతే ప్రొడక్షన్ పనులు పూర్తి కాక ముందే డిజిటల్ రైట్స్, ఓటీటీ రైట్స్, మ్యూజిక్ హక్కులు అమ్ముడవుతాయి. ప్రస్తుతం దాదాపు అన్ని సినిమాలకూ ఇదే తంతు జరుగుతోంది. కానీ మెగాస్టార్ చిరంజీవి లేటెస్ట్ సినిమా విశ్వంభరకు ఓటీటీ బిజినెస్ మాత్రం ఇంకా పూర్తి కాలేదని తెలుస్తుంది.తన సినిమాకు ముందే ఓటీటీ అగ్రిమెంట్ పూర్తయ్యేలా చూసుకునే చిరుకు విశ్వంభర విషయంలో డిఫరెంట్ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సినిమా ఓటీటీ అగ్రిమెంట్ చేసుకునేందుకు ఏ ఓటీటీ సంస్థ కూడా పెద్దగా ఆసక్తి కనబర్చడంలేదని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న మాట.దీన్నంతటికీ కారణం టీజరేనని అంటున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ సినిమాపై బజ్ పెంచకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. అయితే మేకర్స్ చెబుకున్న రేటుకు ఓటీటీలు అడుగుతున్న రేటుకు పొంతన లేదని అంటున్నారు. అసలు వాళ్లు చెప్పిన రేటుకు దగ్గరలోకి కూడా రాలేదని విశ్వంభర పెండింగ్ లో ఉందని చెప్తున్నారు.మేకర్స్ ఓటీటీ డీల్ క్లోజింగ్ కు రూ.75 కోట్లు అడుగుతున్నారని టాక్. అయితే ఓటీటీ సంస్థలు రూ.40 కోట్లు కూడా వెచ్చించేందుకు సిద్ధంగా లేవని సమాచారం. అయితే ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ పరిస్థితిలో మార్పు ఉంటుందని మేకర్స్ ఆశిస్తున్నారు. ట్రైలర్ తో సినిమాపై బజ్ క్రియేట్ అవుతుందని.. అప్పుడు ఓటీటీలతో మళ్లీ బేరాలు ఉంటాయని ఆశిస్తున్నారు.అప్పుడు ఔట్ పుట్ చూసి ఓటీటీ సంస్థలు కచ్చితంగా తాము చెప్పిన రేటుకే డిజిటల్ రైట్స్ కొంటాయని ధీమాగా ఉన్నారు. అందుకే ఈ ట్రైలర్ పై మూవీటీమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుందట. మొత్తం మూడు ట్రైలర్లను కట్ చేసి చిరంజీవికి చూపించారట. అందులోంచి ఆయనే ఒకటి ఫైనలైజ్ చేశారని టాక్. మరోవైపు విశ్వంభర హిందీ రైట్స్ రూ.38 కోట్లకు అమ్ముడయ్యాయని తెలుస్తోంది.కాగా, బింబిసార ఫేమ్ వశిష్ఠ మల్లిడి ఈ సినిమాను సోషియో ఫాంటసీగా తెరకెక్కించారు. భారీ వీఎఫ్ ఎక్స్, గ్రాఫిక్స్ తో ఈ సినిమాను తీర్చి దిద్దారు. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుంది.

## బాక్సాఫీస్ వద్ద మహావతార్ గర్జన.. బడా సినిమాలకు ఛాలెంజ్



మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ నుండి వచ్చిన తొలి పౌరాణిక యానిమేటెడ్ సినిమా మహావతార్ నరసింహ. హొంబలే ఫిల్మ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాలు రూపొందిస్తుంది. ఈ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఇటీవల మహావతార్ నరసింహ థియేటర్లలో రిలీజ్ అయ్యింది. ఇది పూర్తిగా యానిమేటెట్ సినిమా.ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమాకు తొలి షో నుంచే పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. విడుదలకు ముందు ప్రమోషన్స్, స్పెషల్ ఈవెంట్స్ లాంటివి లేకుండా డైరెక్ట్ గా థియేటర్లలోకి వచ్చింది ఈ సినిమా. ఇక దేశవ్యాప్తంగా అన్ని వర్గాల నుంచి ప్రత్యేక స్పందన రావడంతో సినిమాకు ఉన్న అడ్డంకులు తొలిగిపోయాయి.అటు హిందీ వెర్షన్ లో అయితే ఈ సినిమా దూసుకుపోతోంది. దీనికి నార్త్ లో మాసివ్ రెస్పాన్స్ వస్తోంది. అక్కడ భారీ సంఖ్యలో స్క్రీన్లను ఈ సినిమాకు కేటాయిస్తున్నారు. ఇటు తెలుగులోనూ అదే స్పందన. ఊహించని రేంజ్ లో ప్రీ బుకింగ్స్ అవుతున్నాయి. నాన్ హాలీడే రోజు కూడా డీసెంట్ ఆక్యుపెన్సీ ఉంటుంది. ఫలితంగా ఈ సినిమా దేశవ్యాప్తంగా తొలి వారంలోనే రూ.53 కోట్లు వసూల్ చేసి పెద్ద సినిమాలకు ఛాలెంజ్ విసురుతుంది.తొలి వారంలోనే ఈ రేంజ్ రెస్పాన్స్ రావడంతో లాంగ్ రన్ లో కలెక్షన్లు పెరుగే ఛాన్స్ ఉంది.

## నేషనల్ అవార్డ్స్: బెస్ట్ మూవీగా భగవంత్ కేసరి.. సుకుమార్ కూతురికి అవార్డు



ప్రతిష్టాత్మకమైన 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ప్రతిష్టాత్మకమైన 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2023 సంవత్సరానికి జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ హెడ్ , నిర్మాత అశుతోష్ గోవారికర్ ప్రకటించారు. అయితే ఈసారి టాలీవుడ్ సినిమాలకు పంట పండిందనే చెప్పాలి. వివిధ కేటగిరీల్లో తెలుగు చిత్రాలు సత్తా చాటి పురస్కారాలు దక్కించుకున్నాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం. భగవంత్ కేసరి భళా! ఈసారి కేంద్రం ప్రకటించిన నేషనల్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి నిలిచింది. టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించారు. శ్రీలీల, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్ సహా పలువురు కీలక పాత్రలు పోషించారు. సన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. హను-మాన్ కు రెండు అవార్డులు యంగ్ హీరో తేజ సజ్జా, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో రూపొందిన హను- మాన్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా రేంజ్ లో సత్తా చాటిన ఆ సినిమాకు ఇప్పుడు రెండు క్యాటగిరీల్లో నేషనల్ అవార్డులు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ), ఉత్తమ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో హను-మాన్ కు అవార్డులు వరించాయి. ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను.. ఆ తర్వాత ఉత్తమ గేయ రచయితగా టాలీవుడ్ లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ కు జాతీయ చలనచిత్ర అవార్డు దక్కింది. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను పురస్కారానికి ఎంపికయ్యారు. వేణు యెల్దండి దర్శకత్వం వహించిన బలగం మూవీలోని ఆ పాట.. అందరి హృదయాలను తాకింది. సాంగ్ లోని ప్రతీ ఒక్క లిరిక్ కూడా అద్భుతంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బేబీ సాయి రాజేష్ కు అవార్డు.. యంగ్ హీరో హీరోయిన్లు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య లీడ్ రోల్స్ లో నటించిన బేబీ మూవీ.. చిన్న సినిమాగా విడుదలై భారీ విజయం సాధించింది. గతంలో పలు అవార్డులు కూడా అందుకుంది.

## తండేల్ సినిమాను పోలీ ఉన్న ఆ వెబ్ సిరీస్.. ఏది ఒరిజినల్ బాసు?



ఒకే తరహా ఆలోచన ఇద్దరు వ్యక్తులకు రావడం సాధారమే. సినిమాలాంటి క్రియేటివ్ ఫీల్డ్ లో ఇది కాస్త ఎక్కువగా జరుగుతుంటుంది. ఒకే తరహా ఆలోచన ఇద్దరు వ్యక్తులకు రావడం సాధారమే. సినిమాలాంటి క్రియేటివ్ ఫీల్డ్ లో ఇది కాస్త ఎక్కువగా జరుగుతుంటుంది. అలా కొన్నింటిని ఎవరూ గుర్తుపట్టరు. కానీ కొన్నింటిని ఈజీగా పట్టేస్తారు నెటిజన్లు. ఇప్పుడు అలాంటిదానికి గురించే మనం మాట్లాడుకునేది. తాజాగా ఓ వెబ్ సిరీస్ ట్రైలర్ రిలీజైంది. ఇది అక్కినేని నాగ చైతన్య రీసెంట్ హిట్ తండేల్ సినిమా స్టోరీని పోలిన్నట్లు కనిపిస్తుంది. మ్యాటర్ ఏంటంటే? వచ్చే వారం ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ లో అరేబియా కడలి అనే వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. నటుడు సత్యదేవ్ లీడ్ రోల్ లో నటించగా, ఆనంది ఫిమేల్ లీడ్ గా చేసింది. ఇటీవల రిలీజైన ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ చూస్తే మాత్రం అందరికీ నాగ చైతన్య రీసెంట్ బ్లాక్ బస్టర్ తండేల్ గుర్తుకు వస్తుంది. సోషల్ మీడియాలో నెటిజన్లు సైతం ఇదే చర్చించుకుంటున్నారు.తండేల్ లో శ్రీకాకుళం మత్స్యకారులు సముద్రంలో పొరపాటున పాకిస్థాన్ ఆర్మీకి చిక్కుతారు. ఇక అక్కడ జైళ్లో అనేక నష్టాలు పడటం, బయట వాళ్ల కుటుంబాలు వారిని విడిపించడం కోసం ఢిల్లీకి వెళ్లడం ఇదంతా తాజా వెబ్ సిరీస్ అరేబియా కడలో ఉంది. పాకిస్థాన్ పోలీస్ వ్యాన్ లో హీరో గ్యాంగ్ వెళు _న్నప్పుడు దాడి జరిగే సీన్ కూడా ఈ రెండింట్లో ఒకేలా కనిపిస్తోంది. ఇంతలా ఒకేలా ఉండడం చూసి సినీ ప్రియులు షాక్ కు గురవుతున్నారు. అయితే ఈ అరేబియా కడలి కథను చింతకింది శ్రీనివాస్ అనే ఓ విలేఖరి రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కించారు. వివి సూర్యకుమార్ దర్శకత్వం వహించగా, క్రిష్ ఈ సిరీస్ కు క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. తండేల్ సినిమా చిత్రీకరణలో సమయంలో ఈ కథకు సంబంధించి వివాదం కూడా జరిగినట్టు తెలిస్తుంది. కానీ, నిజంగా ఏం జరిగిందో తెలీదు. అరేబియా కడలి సిరీస్ మాత్రం కొంత ఆలస్యంగా విడుదుల అవుతుంది. అయితే తండేల్ సినిమాకు, ఈ సిరీస్ కు మధ్య గ్యాప్ తక్కువ ఉండటం వల్ల పోలికలను ఈజీగా కనిపెట్టేస్తున్నారు. ఇక తండేల్ లో నాగ చైతన్య, సాయి పల్లవి అలరించినట్లు, సత్యదేవ్, ఆనంది మెప్పిస్తారా లేదా చూడాలి.

## ఒక అగ్ర హీరో ఇంత పెద్ద తప్పు ఎలా చేస్తాడు?



ఓటీటీలు సినిమా వీక్షణ విధానాన్ని సర్వనాశనం చేసాయని, థియేటర్లకు వచ్చే ప్రజలను తగ్గించాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు అమీర్ ఖాన్. బాలీవుడ్ సూపర్ స్టార్ కొన్ని నెలల క్రితం మీడియా సమావేశంలో ఓటీటీలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. సినిమా బిజినెస్ ని దెబ్బ తీసిన మోడల్ ఇది అని అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు వేరే ఆప్షన్ లేకపోవడంతో థియేటర్లకు తప్పనిసరిగా వచ్చి జనం సినిమాలు చూసేవారని, ఇప్పుడు ఓటీటీలు సహా చాలా ఆప్షన్లు వచ్చేసాయని అమీర్ ఖాన్ ఆవేదన చెందారు.అయితే ఈ ఆవేదన అమీర్ ఖాన్‌లో సృజనాత్మకతను మరింతగా పెంచింది. అతడి భావజాలం ఒక కొత్త డిస్కవరీకి తెర తీసింది. ఇకపై అమీర్ ఖాన్ నటించే సినిమాలేవీ ఓటీటీల్లో విడుదల కావు. దిగ్గజ ఓటీటీలు అతడిని, అతడి సినిమాలను కొనలేవు. అమీర్ సొంత యూట్యూబ్ చానెల్‌లో మాత్రమే అతడి సినిమాలను ఎవరైనా వీక్షించగలరు. ఎప్పటికీ ఈ విధానం కొనసాగనుంది. అంతేకాదు.. నవతరంలో ఔత్సాహిక ఫిలింమేకర్స్ ని తన సొంత యూట్యూబ్ చానెల్ ద్వారా ప్రోత్సహిస్తామని కూడా అమీర్ ఖాన్ ప్రామిస్ చేసారు.ప్రస్తుతం అమీర్ ఖాన్ %-%సీతారే జమీన్ పార్%-%ని పే-పెర్ వ్యూ విధానంలో తన అధికారిక యూట్యూబ్ చానెల్ లో విడుదల చేసారు. రూ.100 చెల్లించి 48 గంటల్లోపు ఈ సినిమాని వీక్షించే సౌలభ్యం అందుబాటులోకి తెచ్చారు. అయితే ఆపిల్ పరికరంలో వినియోగదారులకు మాత్రం రూ.179 వసూలు చేస్తుండడంపై ఫిర్యాదులు అందాయి. దానికి అమీర్ ఖాన్ నిర్మాణ సంస్థ క్షమాపణలు చెప్పింది. ధరను మార్చేందుకు తమ టీమ్ పని చేస్తోందని నిర్మాణ సంస్థ వెల్లడించింది.అయితే అమీర్ ఖాన్ వ్యూహం ఫలించి లాభాలు వచ్చాయా లేదా? అనేది ఇంకా తేలదు. యూట్యూబ్ లో ప్రజాదరణ ఎలా ఉంది? అనేది కొద్దిరోజుల పాటు వేచి చూడాలి.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.